ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 76008

ఉదయం ★★

File Copy
Dept. of Information and Public Relation, Hyd A. P.

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

110 118

సంపుటి: 1 సంచిక: 285 :: సికిందరాబాద్, 18-7-1961 మంగళవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాజుయల్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం, 18	4-00
	(100 అం, 12 నెలలు ,,	3-00
కంపెనీలు, బెండర్లు, కోర్టు నోటీసులు	,,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 28-00
అర్ధ సంవత్సరానికి	రు 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు 2-25

భూస్వామిక వ్యవస్థా నిర్మూలనోపకరణగా పంచాయతీరాజ్

సమాజాభివృద్ధి శాఖా మంత్రుల మహా సభలో శ్రీ దేవ ఉద్ఘాటన

ప్రజా ప్రతినిధుల, ప్రభుత్వోద్యోగుల అధికారాలు, విధులను నిర్వచించాలని విజ్ఞప్తి

(ఆంధ్ర భూమి ప్రతినిధి)

హైదరాబాదు, జులై 17

పంచాయతీరాజ్ సంస్థల ద్వారా భూస్వామిక వ్యవస్థకు వ్యతిరేకమైన సామూహిక అధికార చర్యలను తీసుకోవాలని కేంద్ర సమాజాభివృద్ధి, సహకార శాఖల మంత్రి శ్రీ ఎస్. కె. దే ఉద్ఘాటించారు.

500 వ్యక్తి రాష్ట్రాలను తద్దుచేసినా అవి భారతావనిలో విలీనం అయిపోయినా ప్రజల మనస్సులో ఇంకా భూస్వామిక వ్యవస్థ తిష్ఠవేసుకొనే వుందనీ ఆ భావాలను రూపుమాపాలనీ శ్రీ 'దే' సమాజాభివృద్ధి పంచాయతి రాజ్‌లపై రాష్ట్రాల మంత్రుల పాయిలో జరుగుతున్న రెండవ మహాసభ అధ్యక్షత వహించి ఉద్బోధించారు.

మధ్య ప్రదేశ్, ఒరిస్సా ముఖ్యమంత్రులు వివిధ రాష్ట్రాల సమాజాభివృద్ధి శాఖల మంత్రులు, జమ్ము కాశ్మీర్, మణిపూర్‌ల ప్రతినిధులు పేరు ప్రారంభపై రెండు రోజుల పాటు జరిగే ఈ మహాసభలలో పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ వ్యవస్థ, సమాజాభివృద్ధిశాఖ యంత్రాంగం రెండూ తలపడ్డా క్రియాయుతమైనవి కాబట్టి ఆ రెండూ విలీనంఅయి ఒక బృహత్తర వ్యవస్థ రూపొందటం అవసరమని శ్రీ దే అన్నారు. పంచాయతి రాజ్ సంస్థల స్వరూప స్వభావాలను ఈ మహాసభ నిర్దేశించాలని ఆయన మనవించారు.

పూర్వంవున్న స్థానిక సంస్థలవారు మళ్లుగానైనా పంచాయతీరాజ్ సంస్థ లుండాలి-లేదా ప్రజాస్వామిక స్థానిక సంస్థలుగానైనా రూపొందింప బడాలి అని శ్రీ దే సృష్టీకరించారు రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాలు లాగా పంచాయతి రాజ్ సంస్థలు స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థలుగా రూపొందింప బడాలా అన్న అంశాన్ని కూడా మహాసభ పరిశీలించాలని ఆయన కోరారు.

రాజ్యాంగం సవరింపు అవసరమా

పై ప్రయోజనాన్ని సాధించడానికి రాజ్యాంగాన్ని మార్చవలసిన అవసరంలేదనితాను భావిస్తున్నానని అన్నారు పంచాయతి రాజ్ సంస్థలు గ్రామం, జిల్లా స్థాయిలకే పరిమితమై వుండ కూడదన్నారు

దేశ వ్యాప్తంగా పంచాయత్ రాజ్

గ్రామం సాయి జిల్లా స్థాయిలలో పంచాయతిరాజ్ సంస్థల ఏర్పాటు కార్యక్రమం వేగ్రే పంచవర్షం వాటికి వస్తూవుతుందన్నారు పంచాయతీరాజ్ సంస్థల, జిల్లా సాయిలో వున్న అధికారుల హోదాలను, అధికారాలను వాటి పరస్పర సంబంధాలను నిర్వచించడం మంచిదని ఆయన అన్నారు ఈ నిర్వచనం జరుగకపోతే మర్షణలు సంభవించే అవకాశాలు అనంతంగా వుండగల వన్నారు

శ్రీ సంజీవయ్య ప్రసంగం

పంచాయతి రాజ్యరి విజయంపై ఆధారపడి యీ దేశంలో ప్రజాస్వామ్య భవిష్యత్తు ఉన్నదన్నారు. శ్రీ సంజీవయ్య

పంచాయతి సమితి జిల్లా పరిషత్తుల హోదాను గురించి యీ సమావేశం సమగ్ర పరిశీలన చేయాలన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలంటే రాజ్యాంగాన్ని సవరించి, యీ సంస్థలకు విస్తృతమైన హోదా కల్పించాలని అన్నారు. ఈ సమస్యను ఎంత త్వరగా పరిష్కరిస్తే అంత మంచి దన్నారు శ్రీ సంజీవయ్య.

సమాజ విశాల వార్షిక సమావేశంలోనే మంత్రుల సమావేశాన్ని కూడా ఏర్పాటు చేయటం వల్ల, యీ సమావేశంలో జేయవలసిన విధ్యాలకు ఒక ప్రాముఖ్యత ఉందన్నారు.

ఈ సమస్యల పరిష్కారానికి మారించే మార్గాలు ప్రభుత్వ విధానంలోనే మార్పులు తెచ్చే అవకాశముందనీ, అందువల్ల వీటిని ఖరారు పాలనా స్థాయిలో పరిష్కరించడం సాధ్యం కాదన్నారు.

అదేశాలు, ఆచరణ

ఆదేశాలు, ఆచరణ అనే అంశాలను ప్రస్తావించి, యీ రెంటినీ సమన్వయంచేసేందుకు వ్యవసాయశాఖ సంఘ ఉపాధ్యక్షుడు రాష్ట్ర మంత్రు

(మిగతా 2వ పేజీలో)

అతిథి సత్కారానికి పుట్టినిల్లు హైద్రాబాద్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జులై 17

నగరంలో జరుగుతున్న సమాజాభివృద్ధి సమావేశంలో పాల్గొనటానికి వచ్చిన వివిధ రాష్ట్రాల మంత్రులకు, ప్రతినిధులకు హైదరాబాద్ పురపాలక సంఘం వారు ఈ రోజుసాయంకాలం ఆంధ్రాయువతి మండలి భవనంలో విందు చేశారు,

తమస్వాగతో వన్యాసంలోన మేయర్ శ్రీ వేదప్రకాశ్ దుపాజ్ హైదరాబాద్‌నగరకీర్తిమన్నికలాలా ఉత్తరుమైనదని అన్నారు.

వ్యక్తిపిభువాను ఈ విధంగా వన్నాలిచి నందుకు కృతజ్ఞతలు తెల్పుతూ కేంద్ర సమాజాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. దే అతిథి సత్కారం విషయంలో హైదరాబాద్‌కు దేశంలో అగ్రస్థానం లభిస్తుందని అన్నారు

డిప్యూటి మేయర్ శ్రీ రామరావు కృతజ్ఞతలర్పించారు.

సమాజాభివృద్ధి,పంచాయతి రాజ్ వ్యవహారాలపై నగరంలో జరుగుతున్న రాష్ట్రాల మంత్రుల ఫొటో సమావేశంలో కేంద్ర సమాజాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. దే వ్రసంగిస్తున్నప్పటి దృశ్యం.

సీలేరు వివాదంపై పట్నాయక్ సంజీవయ్య చర్చలు

నేడుకూడా కొనసాగగలవట

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జులై 17

ఎగువసీలేరు ప్రాజెక్టు వివాదంపై ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజయానందపట్నాయక్‌తో రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడు అసంపూర్ణచర్చలు జరిపారు.

తిరిగి తాము రేపు చర్చలను కొనసాగించగలమని ఉభయ ముఖ్యమంత్రులు విలేకరులతో అన్నారు.

ఈ చర్చలలో ఆంధ్రప్రదేశ్ తరపున ముఖ్యమంత్రి,శాఖ పబ్లిక్‌వర్క్స్ శాఖ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిలూడా పాల్గొన్నారు.

వీటిపాటుదల వ్యవహారాల ప్రత్యేక ఇంజనీరు శ్రీ యల్. వెంకటకృష్ణయ్యర్, చీఫ్ ఇంజనీర్ శ్రీ వి ఆర్, వెంకటరామన్, నాగార్జునసాగర్ కాలువల చీఫ్ ఇంజనీర్ శ్రీ. జి. ఎ. నరసింహారావు, చీఫ్ ఇంజనీర్ (జనరల్) శ్రీ హర్డీకర్, మహబూబ్‌నగర్ ఇంజనీర్ శ్రీ పంచపకేశయ్యంగార్, విద్యుచ్ఛక్తిశాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎస్. ఎ. జాదర్ విద్యుచ్ఛక్తి, బోర్డు చీఫ్ ఇంజనీర్ శ్రీ వి వెంకట్ రావు వ్యవహారాలపై తరచు చర్చలు జరుపుతారు.

ఒరిస్సాతరపున చీఫ్ ఇంజనీర్ శ్రీ పటేల్, అదనపు చీఫ్ ఇంజనీర్ శ్రీ పాణి, మంత్రి పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ భంజదేవ్ చర్చలలో పాల్గొన్నారు.

సీలేరుపై గొట్టవద్ద కట్టదలచిన అవకట్టఎత్తువిషయంలో ఉభయ రాష్ట్రాలమధ్యన అభిప్రాయ భేదాలు నిర్వర్తి విషయం పాఠకులకు విదితమే.

లక్ష్యం సాధించేవరకు సమ్మె కొనసాగింపు

అఖిల కళాశాల విద్యార్థిసమావేశ తీర్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జులై 17

ఉస్మానియా విశ్వవిద్యాలయ కళాశాలల, అనుబంధ కళాశాలల విద్యార్థుల "నిరవధిక" సమ్మె నేడిక్కడ ప్రారంభమైనది. జంటనగరాలలోని మొత్తం 20 కళాశాలల్లో ఇంచుమించు ఎక్కడా నేడు పాఠాలు సాగలేదు.

వివిధ తరగతులలో కొత్తగా చేరుతున్న విద్యార్థులకు ఫీజులను హెచ్చిస్తూ విశ్వవిద్యాలయ అధికారులు గ్రహించిన నిర్ణయాన్ని మార్చించటానికిగాను విద్యార్థులు "ఉస్మానాధికార సంఘం" ఇచ్చిన అదేశాన్ని పురస్కరించుకొని సమ్మెజరిగినది

విశ్వవిద్యాలయ ఆవరణలోఉన్న కళాశాలల విద్యార్థులు అక్కడినుంచి ఊరేగింపుగా బయల్దేరి ఇయినింగ్ కాలేజి మీదుగా నగరంలోని నిజాం కళాశాలకు వెళ్ళి అక్కడ సభజరిపారు. నగరంలోని ఇతరకళాశాలలు విద్యార్థులుకూడా అక్కడికివచ్చి కలిశారు ఊరేగింపు సమావేశంకూడా ప్రశాంతంగా జరిగాయి అయితే ఊరేగింపు కారణంగా బస్సులు వెళ్ళటానికి వీలులేనందున ట్రాఫిక్ పోలీసులు ఆర్ టి సి బస్సులను ఆబిడ్స్ సెంటరీనుంచి మరో మార్గానికి మళ్ళించారు

లక్ష్యంసాధించేవరకు సమ్మె

సమావేశంలో విద్యార్థులు ఫీజుల హెచ్చింపునురద్దుచేసేవరకుసమ్మెను కొనసాగించాలని నిర్ణయిస్తూ తీర్మానం చేశారు

సమావేశంలో ప్రసంగిస్తూ హైదరాబాదు విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్ బి శ్రీధర్ ఈ విషయాన్ని స్వానుభూతితో పరిశీలించగలనని హామీ ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞత తెల్పుతూ విద్యార్థుల ఇబ్బందులను ఆయన అర్థం చేసుకోగలరన్న ఆశాభావాన్ని వ్యక్తపరచారు

ఈ తరగతులకు హాజరుకాగోరుతున్న విద్యార్థుల ఉద్యమం దెబ్బతింటున్నదనే వలమి కావరాదటంలేదు. ఉద్యమాన్ని విరమించ జేయటానికి ప్రభుత్వం కాని, విశ్వవిద్యాలయం కాని ఎటువంటి చర్యలు గైకొనలేదు

గత వారాంతంలో విద్యార్థుల ప్రతినిధివర్గం ఒకటి తనను కలుసుకొన్నప్పుడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య వ్యవహారంలో ప్రభుత్వం ఏం చేయగలదో యీవిస్తామని హామీ ఇచ్చినప్పటికి, విశ్వ విద్యాలయాధ్యక్షునితో సంప్రదించవలసినదిగా ఆయన విద్యామంత్రిని ఆదేశించినప్పటికిఇంతవరకు అటువంటిదేమీ జరగలేదు ఉపాధ్యక్షునితో విద్యామంత్రి నేడు సంప్రదింపులు జరుపుతారని ఆశించటం జరిగినది శ్రీ డి ఎస్ రెడ్డి నాగరాజు నేడు తిరిగివచ్చారు బుధవారంరాత్రి ఆయన విద్యామంత్రిని కలుసుకోవటం జరగకపోవచ్చు

ఒక వంక ఈ వ్యవహారంలో జోక్యం కలుగజేసుకోకుండా ఉండటానికి ప్రభుత్వంవారు విశ్వవిద్యాలయం స్వతంత్రాధికార ప్రతిపత్తికల సంస్థల అనేసాకుమాపుతుండగా మరో వంక విశ్వవిద్యాలయ అధికారులు ఈ విశ్వవిద్యాలయంలో కొన్ని కొత్తకోర్సులు ప్రారంభించిన కారణంగా అయ్యే అదనపు ఖర్చును భరించటానికి ప్రభుత్వం ఇస్తున్న విరాళం పరిమితంగా ఉండి పరిపోని

(మిగతా 3వ పేజీలో)

జిబల్పూర్ అల్లర్లపై విచారణ ప్రారంభం

జబల్పూరు, జులై 17

జబల్పూర్ అల్లర్ల విచారణ సంఘం జస్టిస్ శివదయాళ్ శ్రీ వాస్తవ అధ్యక్షతన మధ్య ప్రదేశ్ హైకోర్టు భవనంలో నేడు విచారణను ప్రారంభించినది, ఈ విచారణ రహస్యంగా జరుగుతున్నది. విచారణ జరుగుతున్నగడివి పోలీసులు కావలా కాస్తున్నారు.

జులై 23వ తేదీన హామర్షెల్డ్ ఢిల్లీరాక

న్యూఢిల్లీ, జులై 17

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్‌షెల్డ్ జులై 23వ తేదీనాడు ఢిల్లీ రాగలరని తెలిసినది.

ఢిల్లీలో ఉన్న మూడు రోజులలో హామర్‌షెల్డ్ ప్రధాని నెహ్రూతోను, భారత ప్రభుత్వ ప్రతినిధులతోను వివిధ వ్యవహారసమన్వయలపై చర్చలు జరుపుతారు.

బొంబాయి, జులై 17

వ్యధాని జాతీయ పవాయనిధికి సర్ రతన్ టాటా ట్రస్ట్, సర్ డోరాబ్ టాటా ట్రస్ట్‌వారు చేరి 25 వేల రూపాయల చొప్పున వీరాళాలు ఇచ్చారు.

జర్మని సమస్యపై రష్యాకు పశ్చిమ రాజ్యాల లేఖలు

మాస్కో, జులై 17

జర్మని సమస్యపై పశ్చిమ రాజ్యాలు నేడు రష్యాకు మూడు లేఖలు అందజేసినట్టు అధికార్లవర్గాల ద్వారా తెలిసినది

జర్మని శాంతి ఒడంబడికపై చర్చలకు సంసిద్ధతను వ్యక్తంచేసినట్టు తెలుస్తున్నది అయితే జర్మనీలో తమ హక్కులను విమాత్రం వదులుకోబోమని పునరుద్ఘాటించారు. అయితే ఈ విషయంలో పరమలకు అంగీకరించమన్నారట.

శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల మంజూరు

శ్రీ జి. యల్ నందాతో శ్రీ కాళేశ్వరరావు చర్చలు

న్యూఢిల్లీ, జులై 17

వ్రజాశాఖామంత్రి ఉపాధ్యక్షుడు శ్రీ జి ఎల్. నందాతో నేడిక్కడ చర్చలు జరిపారు ఆంధ్రప్రదేశ్ శాసనసభాధ్యక్షుడు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణం త్వరితగతి వ్రజాశాఖలో చేపట్ట జరుగుతుందని అన్నారు.

ఈ రెండు ప్రాజెక్టులు తృతీయ వ్రజాశాఖలో చేర్చబడ్డాయని,దాంతో వ్రజాశాఖమం పాంతీక పరిశీలన మాత్రమే జరుగుతున్నదనీ, ఆ మంజూరీలభించిన వెంటనే పని ప్రారంభంకాగలదని అన్నారు.

తెలంగాణా ప్రాంతం అభివృద్ధి ఈ రెండు ప్రాజెక్టులపై ఆధారపడి వున్నదిగనుక వీటిని సత్వరంఅమలు పరచటం అవసరమని ఆయన నందాకు నత్యజిప్పారట

సామాజికాభివృద్ధి గమ్యం; పంచాయతీ రాజ్ మార్గం

శ్రీ రంగారెడ్డి వివరణ

సామాజికాభివృద్ధి మనం చేరవలసిన గమ్యం, ఆ గమ్యానికి మనలను చేరవేసే రాచబాట పంచాయతి రాజ్ అని ఆంధ్రప్రదేశ్ వ్రజాశాఖల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి అన్నారు.

"అన్ని గమ్యాలు, మార్గాలు పలివే ఈ గమ్యం, మార్గం కూడా పరస్పరాశ్రయ మైనట్టివి అభివృద్ధి శాఖాధికారుల మధ్య ఈ వ్రజా సంస్థల మధ్య ఎటి సంబంధాలుండాలి ఆ అంశాన్ని ఈ మహా సభ శీలించాలి. మా రాష్ట్రంలో పంచాయతిరాజ్‌ను ప్రారంభించి నప్పుడు, వ్రజా ప్రతినిధులు వ్రభుత్వాధికారులు కలసి ఎలా వ్యవహరిస్తారా అని ఆందోళన పడ్డాము గత 18 నెలల మా అనుభవం ఆనంద దాయకంగా నూ, ప్రోత్సాహకరంగానూ వుంది. సమీక్షలలోనూ, పరిషత్తులలోనూ వ్రజా ప్రతినిధులు అధికారులు అరమరికలు లేకుండా, మర్షణ పడకుండా సాయిలా పాయిలాగా వ్యవహరిస్తున్నారు.

"సమాజాభివృద్ధి పథకం వివిధ వర్గాల మధ్య ఐక్యతను పెంపొందించే సాధనంగా, పరిపాలనా వ్యవహారాలలో సామరస్యాన్ని అభివృద్ధి పరచే సాధనంగా ఉపకరించింది

ప్రజల జీవనా పరిస్థితి గణనీయంగా వ్రభావితం చేసింది వివిధ రాష్ట్రాల మధ్య, కేంద్రం మధ్య సామరస్యాన్ని ఇటువంటి మహాసభలు పెంపొందిస్తాయి

"ఈ ఏటి మహాసభ జరిగే ప్రదేశంగా హైదరాబాదును ఎన్నుకోవడం సముచితంగావుంగి ఎందుకంటే జాతీయ సమైక్యతా స్థాపన సమస్య ప్రస్తుతం మనలను కలత పెడుతున్నది భారతదేశ చరిత్రలో సంస్కృతిలో సంబంధించిన అనేక పరిణామాల ప్రభావాలు హైదరాబాదులో ప్రస్ఫుటంగా కానవస్తాయి. ఈ నగరంలో అనేక జాతులవారు, మతాలవారు నివసిస్తున్నారు విభిన్నాలకి వైవిధ్య దోహదకారికాదు అన్న అంశాన్ని ఋజువు పర్చాలంటే, దానికి కార్యక్షేత్రం కావాలంటే హైదరాబాద్ కంటె మంచి కార్యక్షేత్రం మీకు భారతదేశం మొత్తంమీద మరెక్కడా కనుపించదు" అని సభికులకు స్వాగతం చెబుతూ శ్రీ రంగారెడ్డి అన్నారు.

ఉపద్రవ సమయాలలో సహాయం కోసం జాతీయ నిధి

ఏర్పాటుచేయాలనిస్వతంత్రపార్టీఅధ్యక్షులు ఆచార్య రంగా సూచన

(ఆంధ్రభుమి ప్రతినిధి)

హైదరాబాదు, జులై 17

గ్రామం, ఉపద్రవాలు తరచూ కల్గుతున్న దృష్ట్యా దేశీయ స్థాయిలో భీమానిధిని ఏర్పాటు చేయాలని నేడు అఖిల భారత స్వతంత్రపార్టి అధ్యక్షులు ఆచార్యరంగా నేడు నగరంలో పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ సూచించారు

వారింకా యిలా అన్నారు "ఇలాంటి జాతీయ నిధి ఏర్పాటైవున్నట్లయితే దేశంలో ఏమూల, ఏరాష్ట్రంలో గ్రామం, పరదల్లాటి ఉపద్రవాలు సంభవించినా, యిటు ప్రజలకూ, అటు రాష్ట్రప్రభుత్వాలకూ ఆర్థికసహాయం చేసి సమయానికి ఆదుకునే అవకాశం లభిస్తుంది 1920 వరకూ ఇలాటి జాతీయ నిధి వుండేదనీ దురదృష్టవశాత్తు గత 40 ఏళ్ళుగా అనిధికి నామ

(మిగత 8వ పేజీలో)

వరదదెబ్బతిన్న ప్రాంతాలు

శ్రీ కృష్ణమీనన్ సందర్శన

తిరువంద్ర, జులై 17

రక్షణమంత్రి శ్రీ వి కె కృష్ణ మీనన్ మహారాష్ట్ర మధ్యాన్ధ్ర రాష్ట్రాలలో వరదదెబ్బతిన్న ప్రాంతాలలో నిర్వరామపర్యటన జరిపి విమానంలో ఈరోజు సాయంకాలం ఇక్కడికి చేరుకొన్నారు

ఆ రెండు రాష్ట్రాలలోను రక్షణ మంత్రి సహాయ కార్యక్రమాలలో ప్రభుత్వాధికారులకు సైనికులు తోడ్పడటాన్ని చూచారు

రేపు మీనన్ కేరళలో వరద బాధిత ప్రాంతాలను విమానంలో మంచి సందర్శిస్తారు.

పశ్చిమ విదేశాంగ మంత్రుల సమావేశం

వాషింగ్టన్, జులై 17

పశ్చిమ రాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేసి విషయమై చర్చలు జరుగుతున్నాయని అయితే ఈ విషయంలో ఇంకా ఏ నిర్ణయము గైకొనటం జరగలేదని విదేశాంగ శాఖ నేడు ప్రకటించినది.

అమెరికావారి రెండవ రోదసీ యాత్రికుడు కేప్టెన్ గ్రిస్సమ్ ఎన్నిక

పారిడా, జులై 17

మరి 24 గంటలలో అమెరికావారు ప్రయోగించదలచిన రెండవ రోదసీ యాత్రికునిగా కెప్టెన్ విర్జిల్ ఐ గ్రిస్సమ్‌ను ఎన్నుకొన్నారు

రేపు ఉదయం 7 అంగుళముల ఎత్తుకల వైమానికదళ కెప్టెన్ గ్రిస్సమ్ వివాహితుడు కారియాయుద్ధంలో పాల్గొన్న ప్రముఖ విమానచోదకుడు

బ్రిటిష్ రాణితో విజయలక్ష్మి పండిట్ వీడ్కోలు సమావేశం

లండన్, జులై 17

బ్రిటన్‌లో ఏడేళ్ళపాటు భారత హైకమిషనర్‌గా ఉన్న శ్రీమతి విజయలక్ష్మి పండిత్ నేడు బకింగ్‌హాం భవనంలో ఎలిజబత్‌రాణిని కలుసుకొని ఆమె వద వీడ్కోలు గైకొన్నారు శ్రీమతి విజయలక్ష్మి త్వరలోనే హైకమిషనర్ పదవిని విరమించనున్నారు

శ్రీమతి విజయలక్ష్మి రాణి అమెరికా రాయబారి ప్రభుత్వపు కలసి అక్కడే మధ్యాహ్న భోజనం చేశారు

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, జులై 17

ప్రారంభ ధర	34.28
ముగింపు ధర	34.33

ఉప్పొంగిన కృష్ణా వెల్లువ ఉధృతం

సురక్షిత ప్రాంతాలకు ప్రజల తరలింపు

విజయవాడ, జులై 17

కృష్ణానది నీటిమట్టం ఈరోజు ఉదయం నుండి 195 అడుగుల స్థాయిలోనే నిలువబడి వున్నది ఈ రుతువులో యిప్పటికి వరకూ యిదే ఎక్కువ పెరుగుదల దాదాపు 1000 గ్రామాల ప్రజలు స్థావరాలు వదలి సురక్షిత ప్రాంతాలలో తల దాచుకుంటున్నారు.

కర్నూల్ నుంచి వచ్చిన వార్తల ప్రకారం కృష్ణ, తుంగభద్రల నీటి మట్టాలు దాదాపు 1 అడుగు తగ్గినట్లు తెలుస్తోంది రేపు ఉదయానికల్లా మరో అడుగు తగ్గవచ్చునని అంచనా

గ్రామాల ప్రజల తరలింపు

దివి తాలుకాలోని పులిగడ్డ ఆక్విడక్ మీద వరదనీరు యింకా ముమ్మరంగా ప్రవహిస్తూనేవున్నది దాదాపు 1000 గ్రామాలవ్రజలు గ్రామాలను వదలి సురక్షిత ప్రదేశాలు చేరుకున్నారు

విజయవాడ రైల్వే వంతెన రక్షణకై ఏర్పరచిన కట్టవద్ద వరధారిత ఊట గమనించిన వెంటనే, పి డబ్ల్యు డి, రివిన్యూ శాఖాధికారులు కట్టను దృఢపరచటానికి అవసరమైన చర్యలన్నిటిని అప్రమత్తతతో తీసుకుంటున్నారు.

విజయవాడ, హైదరాబాదుల మధ్య రోడ్డుపై రవాణా రాకపోకలు పూర్తిగా ఆగిపోయాయి ఈ రహదారి అంతారదు 5 అడుగుల లోతునీటిలో మునిగిపోయి వున్నది

వరద ప్రాంతమంతా కృష్ణాజిల్లా కలెక్టర్ పర్యటించి, అవసరమైన వరద నీటిలో తేలుతున్న గ్రామాలను పరిశీలించారు కృష్ణలంకను వదలిన 156 మంది పౌరులు నగరంలోని వివిధ పాఠశాల సంఘోన్నత పాఠశాలలో తలదాచుకుంటున్నారు ఇవ్వాళ్లితో రెండురోజులుగా వారికి ఉచితంగా ఆహారం ఏర్పాటు జరిగాయి

నదీఒడు పరిస్థితులను అప్రమత్తంగా పరిశీలిస్తూ సైనిక శాఖాధికారులు విద్యార్థులు స్వయంసేవకులూ అధికారులకు తోడ్పడుతున్నారు

కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంట్, సిబ్బందితోనూ నగరంలో పలు ప్రాంతాలను నిన్న, యీ రోజుగూడా పర్యటిస్తూ నది ఇరువైపుల కరకటలపై జాగ్రత్తగా దృష్టిపెట్టుకుని వున్నారు

సహాయ కార్యక్రమాలలోపల్లె పడవలు లాంచీలు వగైరా సాధనాలు సిద్ధంగా వుంచారు గూడా.

పంచాంగం

మంగళవారం
18 జులై, 1961

శ్రీవ్లవ సంవత్సర ఆషాఢ శుద్ధ పంచమి తగలు 12-59 వరకు, ఉత్తర తెలవారు జామున 4-45 వరకు. సర్వత్రం ఉదయం 10.8 మొదలు 11-49 వరకు. వర్షితిది.

వ్యాపారస్తులకు :- వెండి బంగారాలు మంది, పత్తి నూలు మంది నూనె దినుసులుమంది చింతపండు, బెల్లం, మిర్చి వగైరా మంది. ధాన్యాలు అవరాలు నిలకడ.

రైతులు : చెట్లు నాటుటకు, దన సహాయము కోరుటకు, రాజీవరిస్కారాలను, యంత్రములు, నీటివనరులు ఏర్పాట్లు చేయుటకు మంచిది.

మంచి చెడ్డలు :- వ్యయాలాలకు, గవర్నమెంటు పనులకు, నూతన ప్రారంభములకు, పెట్టుబడులకు, దస్తావేజులు వ్రాయుటకు, సిరాస్తి కొనుటకుమంచిది. మధ్యాహ్నంఅన్ని పనులకూ చెడును. గాయాలు,నష్టాలు రాకుండా చూచుకోవాలి.

అదృష్ట సంఖ్యలు : 9.4.0.

ఆంధ్ర భూమి

మంగళవారం, జులై 18 1961

అయూబ్‌ఖాన్ ఆశాభంగం

పాకిస్తాన్ అధ్యక్షుడు ఫీల్డ్ మార్షల్ అయూబ్ ఖాన్ అమెరికా పర్యటన వ్యర్థమైనదని వారు ఈసరికి గ్రహించి యుండవచ్చును. పాకిస్తాన్‌కు ఇంకా ఎక్కువ సహాయం చేయవలసిందని అమెరికా అధ్యక్షుని అర్థించి యుండవచ్చును. శ్రీ కెన్నెడి సానుభూతి చూపి సహాయం చేసి యుండవచ్చును. కాని అయూబ్ ఖాన్, వారి పూర్వీకుల వలె స్వవిషయానికిగాక పరుల బాగోగులకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. భారత దేశానికి అమెరికా చేస్తున్న ఆర్థిక సహాయంలో దాపరికం లేదు. భారత దేశపు విదేశాల్లో కొంటున్న రక్షణ పరికరాల విషయంలోనూ రహస్యం లేదు. మార్షల్ అయూబ్‌ఖాన్ వివరణ సత్యదూరం అయినప్పటికినీ వారి ప్రకటననుబట్టే భారత దేశం చుట్టూ "అననుకూలమైన రాజ్యాలు" ఏర్పడి వున్నవి. కనుక భారత ప్రభుత్వం దేశ రక్షణకు పాకిస్తాన్ కంటే ఎక్కువ ముత్తాన్ని ఖర్చు చేయవలసి వుంటుంది. సరిహద్దు నిడివి నిబట్టే గాక, చుట్టూ వుండే దేశాల వైఖరినిబట్టి కూడా భారతదేశం విస్తృతంగా రక్షణ ఏర్పాట్లు చేసుకో వలసిన అవసరం వుందని శ్రీ అయూబ్‌ఖాన్ "ఆరోపణలు" సహేతుకమైనవని విశ్వసించే వారందరూ అంగీకరింప వలసి వుంటుంది.

భారతదేశానికి అమెరికా ఆర్థిక సహాయం తగ్గేటట్లు చూచి, కాశ్మీరును పాకిస్తాన్‌కు సంపాదించి పెట్టేందుకు అమెరికాను ఒప్పించేందుకు పాకిస్తాన్ అధ్యక్షుడు ఎంతగానో ప్రయత్నించారు. పాకిస్తాన్ అధ్యక్షుడు ఎందుకూ కృతకృత్యుడు కాలేదు. కాశ్మీరును సంపాదించి పెట్టేందుకు అమెరికా అధ్యక్షుడు సమ్మతించలేదు. భారతదేశానికి చేస్తున్న సహాయాన్ని తగ్గించి వేయడానికి కూడా శ్రీ కెన్నెడి సుముఖంగాలేరు. పాకిస్తాన్ పత్రికలు, పాలకులు వీధిని బడినందువల్ల ప్రపంచ దృష్టిని ఆకర్షించి సానుభూతిని హెచ్చగలమని ఆశించి ఆత్మవంచన చేసుకోవడం జరిగింది. మానవుని ఉద్యోగం మితిమీరి నప్పుడు ఉన్మాద మౌతుందని పాక్ ప్రచారం నిరూపించినది.

కాశ్మీరు వ్యవహారం వాస్తవానికి ఐక్యరాజ్య సమితి పరంగా వున్నది. భద్రతా మండలి ఆమోదించిన తీర్మానాలను కాదన గల మనః ప్రవృత్తి పాకిస్తాన్‌కు వుండవచ్చును గాని ఇతర రాజ్యాల ప్రకారం సమితి తీర్మానాలకు విరుద్ధంగా వ్యవహరించడం సులభం గాదు. భద్రతా మండలి తీర్మానాలు అమలు జరిగే టట్టు చూడవలసిన బాధ్యత అది కేవలం నైతిక బాధ్యతే కావచ్చును. మండలిశాశ్వత సభ్యత్వం గల అమెరికాకు కూడా వుందన్న విషయాన్ని ఫీల్డుమార్షల్ అయూబ్‌ఖాన్ గుర్తించ లేక పోవచ్చును. గాని అమెరికా అధ్యక్షుడు గుర్తింపకుండా వుండటం సాధ్యంగాదు.

అయితే పాకిస్తాన్ ఓదార్పు నిమిత్తం అమెరికా కాశ్మీరు విషయంలో అత్యంత ప్రమాదకరమైన ప్రతిపాదనలను చేసే సూచనలు కన్పిస్తున్నవి. కాశ్మీరు - జమ్మూను స్వతంత్ర, తటస్థరాష్ట్రంగా ఏర్పాటు చెయ్యాలన్నదే ఈ ప్రతిపాదనల సారాంశం. కాశ్మీరు-జమ్మూ రాష్ట్రం నుంచి భారత, పాకిస్తాన్ సేనలు పూర్తిగా వెదొలగిన తరువాత కాశ్మీరును స్వతంత్రరాజ్యంగా రూపొందించితే 1947 అక్టోబరుకు పూర్వం వున్న ప్రతిపత్తి ఏర్పడవచ్చును. కాని 1947 అక్టోబరులో కాశ్మీరు తాటస్థ్యాన్ని, స్వాతంత్ర్యాన్ని హరించడానికి పాకిస్తాన్ ప్రయత్నించడం వల్లనేకాశ్మీరు ఒకసమస్యగా పరిణమించింది. స్వతంత్ర తటస్థ కాశ్మీరు ప్రతిపాదనను సూచించడానికిముందు అమెరికా కాశ్మీరు చరిత్రను అవగాహన చేసుకోవడం అవసరం.

మనుషుల "హైర్ పర్చేజ్"

"అమ్మా, నీకు బిహారు భూకంపం వంజ్ఞానకముంది? అని అడిగాడు రాముడు కచేరినుంచి తిరిగివచ్చి, నలా దగ్గర కాళ్లుకడుక్కుంటూ.

"ఎందుకు లేదు నాయనా. మీ నాన్న అయిదు రూపాయలు చందా కూడా ఇచ్చారు. మీ నాన్నదో తెలీకుండా నేను అడ్డెడు బియ్యం, నాదో పాత చీర, మీ నాన్నదో కండువా అవీ కూడా ఇచ్చాను. భూకంపం నుంచి బ్రతికి బయటపడ్డ పుణ్యాత్ముల సహాయారం" అన్నది గౌరమ్మ.

"అయితే, అమ్మా, అప్పుడు గాంధిగారు ఆ భూకంపం భారతీయుల పాప ఫలం అని అన్నారటగా! అదీ నీకు గుర్తుందా?"

"అవున్నాయనా. అటాగే అన్నారు. ఆయన అటా అన్నాడని అయన్ని అడిపోసుకున్న వాళ్లు కూడా వున్నారు. పాపిష్టి నంతానం భూదేవికి భారమైంది. ఒక్కసారి కడుపు దించుకున్నది. దుఃఖం పట్టలేక అంతకష్టంవున్నాత్ములకు ఎందుకొస్తుంది నాయనా? ఎవరూ ఆ విధంగా చావరు. అల్లాడిపోయి అనువులు వదలటమేగదట్రా" అంది తల్లి గౌరమ్మ ఐదోతనం తక్కువై పోయినప్పుట్నుంచీ అవిడకు వేదాంతం ఎక్కువైంది ఇతరుల వ్యవహారాలో.

రాముడికి ఈ నెలో వచ్చిన జలప్రళయం ఎందుకు వచ్చిందో కొంత అర్థమైంది, మన పాపాలు పండగా నదులు పొంగి వుంటయ్యని రాముడు అనుకోవడం ప్రారంభించాడు. పాపాలుచేసిన వాళ్లంతా పోయి తీర యాత్రలు చేసి పవిత్ర నదుల్లో స్నానాలు చేసి పాపాలు వదలడం వల్ల ఆ పాపాలను నదులు కూడా భరింపలేక, ఆ పాప పంకిలమైన నీళ్లను బయటికి వెళగక్కి వుంటవని, రాముడు దాదాపు నిర్ణయించుకున్నాడు. నదీజలాలు పాపాలతో నిండిపోగా, మానవులు నిత్యం చేస్తున్న పాపాలను కడిగి వేయగల శక్తి వాటిలో అంతరించి పోయినదని, ఈ విపరీతాలు వచ్చి వుండకపోతే నదులో పాపం మెట్టవేసి వుండేదని, నిత్యం వ్యవహరిస్తున్నప్పటికి ఎప్పటికప్పుడు కొత్త నీరు వస్తున్నా, పాపాలజాళన వ్యవహారేగాన్ని మించిందని రాముడి విశ్వాసం.

దక్షిణాదిన మూడు రాష్ట్రాలకు వరద దెబ్బతగిలింది. మహారాష్ట్ర, ఆంధ్రం, ఒరిస్సా రాష్ట్రాలుకూడా వరదల దెబ్బ తిన్నవి. ఇదంతా 1962 లో అసెంబ్లీ సమావేశాలు రానున్న ప్రళయానికి సూచన అని గౌరమ్మ కొడుకుతో అంది.

ఇందులో రాముడికి అంతుపట్టని విషయము, అరం కాని వ్యవహారము ఒకటుంది. "పాపి చిరాయువు, సత్పురుషుడు గతాయువు" అంటారు గదా, ఈ ప్రళయంలో పోయే వారంతా మంచి చేసిన వాళ్లు. మిగిలిన వాళ్లంతా పాపాలు చేసిన వారని అనుకోవాలి గదా!

దేవుడి మీదనే నమ్మకం లేని రోజుల్లో దేవుని అవతారాల మీద ఎవరికి నమ్మకం వుంటుంది? దుష్టులను శిక్షించి, శిష్టులను రక్షించడానికి భగవంతుడు అప్పుడప్పుడు అవతారాలు ఎత్తుతూ వుండేవాడు. మత్స్యావతారం, వరహావతారం కూడా ఆ అవతారాలకు చెందినవే. ఇప్పుడు ఇలాంటి అవతారాలు ఎత్తి భగవంతుడు కూడా ఏమీ చేయలేడు. అందువల్ల భగవంతుడు అవతారాలు దాల్చడం మానివేసి అతివృష్టి, అనావృష్టి బాధల స్వరూపం దాలుస్తున్నట్లు కన్పిస్తున్నది.

వీటివల క్రిందటి పదిహేను సంవత్సరాల్లోనూ ఎంత నష్టం అయిందో ఆలోచిదామనుకున్నాడు రాముడు. తీరా అన్నీ తెచ్చి అంచనాలు వేయడం ప్రారంభించేసరికి ఎనిమిది గ్రహాలు ఒకే ఇంటో చేరితే, తనూ, తన అంచనాలు అంతా ప్రళయార్పణమైతే ఈ క్రమంతా దండుగవుతుందిగదా అన్న అనుమానం కలిగింది

ప్రళయం వస్తే పాపాల భైరవుళ్ళే పోతారని ఏముంది? ధర్మరాజు జూదం ఆడి ఆస్తి అంతా పోగొటుకుంటే, తమ్ములు, ద్రౌపదిబాడాకష్టాలుఅనుభవించలేదు? దుర్యోధనుడు, కర్ణుడు పగేరాలు నిజంగా అన్యాయం చేసినా, ఆ అన్యాయానికి కొరవులంతా ఆహుతి అయిపోలేదు. కురుక్షేత్రంలో కూలిన వాళ్లంతా వ్యయంగా అక్రమాలు, అన్యాయాలు చేసినవాళ్ళే కాదే.

అటాగే రాముడొక్కడే అరణ్యాలకు పోవాల్సి వుంటే, లక్ష్మణుడు, సీతకూడా వనవాసంచేయలేదూ? రావణ సంహారమే రామావతార లక్ష్యం అయితే, ఆ పనిలో ఎందరు అవలేదు? లంకా దహనంలో అమాయకులైన ప్రజలు, రావణామరుని రాజ్యంలో వున్నందుకే బాధలు అనుభవించలేదా?

మనబదకస్తుడు రాముడుతల్లో ఈ పురాణం అంతా తిరిగింది. తాను స్వయంగా బుద్ధి వచ్చాక ఏ పాపం చేయకపోయినా తనవారిలో పాపాత్ములెందరున్నారోఅని భయం వేసింది. బందుత్వం కారణంగా తనూ ప్రళయంలోపడిపోతానేమో అనుకున్నాడు. ప్రాణంమీద పెద్ద తీపిలేదు ఏవో మనకార్యాలు చేయడానికి తను ఈ లోకంలోకి ఈ రూపంలోవచ్చాననే నమ్మకంకూడా అతనికిలేదు. తనతండ్రి అనంతరం తల్లిని, భార్యను, చెల్లెల్ని పోషించడానికి మాత్రమే జన్మ ఎత్తానని అతను ఏనాడో సమాధాన పడాడు. తన వొళ్ళు అయిదేళ్ళకిమే నెలకు నూటయాభై రూపాయలకు అమ్ముకున్నాడు యజమానులు పని వాళ్లను కొనే ఒక విధమైన "హైర్ పర్చేజ్ పద్ధతి" ఈ ఉద్యోగాలని అతని పూర్తి విశ్వాసం.

బానిస వ్యాపారం శాసన సమ్మతం అయిన రోజుల్లో ఒక్కసారే డబ్బిచ్చి "పనిమనిషి" ని కొనేసేవాళ్లు శాసనం అవ్యాపారాన్ని నిషేధించడం వల్ల మనిషి ఖరీదును అయిదాల మీదా చెల్లిస్తున్నారు. ఈ అభిప్రాయం తనకి కలిగిందంటే రాముడు అందుకు ఎవర్నీ నిందించడం లేదు, నేటి సమాజమే అంత అనుకున్నాడు అయితే ఇది ఒక కొత్త సిద్ధాంతం అనీ, ఇంతవరకు ఎవరూ ఉద్యోగాన్ని ఈ దృష్టితో చూడలేదనీ కాబట్టే "ఉద్యోగం పురుష లక్షణం" అంటున్నారనీ, ఇవన్నీ బయట చెప్తే ఉద్యోగం కాస్తా ఊడుతుందనీ, ఇంతవరకూ ఎవరికీ చెప్పలేదు. ఏడాదిలోపలే ప్రళయం వచ్చేస్తోంది కాబటి ఈ తన సిద్ధాంతాన్ని కొత్త "రామన్ ఎఫెక్టు" గా బయటపెటవచ్చని ఇంట్లో వళగక్కాడు. "అమ్మా, వరద బాధితుల సహాయానికి ఏ మిదాం?" అని గౌరమ్మను ఎంతో బాధగా అడిగాడు రాముడు.

"ఏముంది నాయనా! నా చీరలన్నీ ఇస్తాను. మీ నాన్న పంచలు, చొక్కాలు అన్నీ ఇస్తాను. ఎంతో మనసువడి కొనుకున్న వన్నీ వున్నాయ్ అందులో" ఏవో పూర్వాశ్రమ స్మారకచిహ్నాలుగా వుంటున్న ఇవన్నీ ఇంకెందుకని గౌరమ్మ విరక్తిలో పడింది. గుర్తుండని వాట్ని గుర్తు చేయడానికి చిహ్నాలు అనవసరం అనికూడా అనుకుంది. తన తర్వాత ఇవి ఎవళ్లకి వస్తాయి? ఈ విధంగా అయినా అవి ఉపయోగానికి వచ్చినయ్ అని నిటూర్పు విడిచింది గౌరమ్మ. కళ్లు జలమయం అయినవి.

కౌశిక్

విద్యుచ్ఛక్తి మీటర్లు

అస్సాంలో కర్మాగారం

షిల్లాంగ్, జులై 17

ఈ సంవత్సరంలో, విద్యుచ్ఛక్తి మీటర్లతయారీ పరిశ్రమను అస్సాంలో నెలకొల్పటానికి భారత ప్రభుత్వం అస్సాం ఎలక్ట్రిసిటి బోర్డుకు లైసెన్సు జారీ చేసిందని దినకర్యేరు. 60 లక్షలలో నూరు. 20 లక్షలు విదేశీ మారక ద్రవ్యం లభిస్తుందని బోర్డు అధ్యక్షుడు శ్రీ బి. సి. కహార్ వెలడించారు.

రాజమహేంద్రవరం కంభంసత్రం మరమ్మతు

ముసిని పాలిటీ తీర్మానం

రాజమండ్రి, జులై 17

ప్రతిపక్షం వారిచే ప్రత్యేకంగా కోరబడిన రాజమండ్రి మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలు శ్రీ జి. ఎస్. బాలాజీదాస్ అధ్యక్షతను జరిగాయి.

మున్సిపాలిటీవారి మూడు సెకండరీ పాఠశాలలకు చేర్చి ఒక సభా భవనం నిర్మాణం చేయుటకూ అందుకు కేంద్ర ప్రభుత్వ సహాయం కోరుటకూ ప్రతిపక్షంవారి ప్రతిపాదన ఏకగ్రీవంగా ఆమోదించ బడింది. కంభం వారి సత్రం మరమ్మతులకు వెంటనే అంచనా తయారు చేయవలసినదిగా తీర్మానించారు.

ఆంధ్ర జాతీయ కళాశాల స్వర్ణోత్సవములు

ఆగస్టు 3న డా॥ రాధాకృష్ణన్‌చే ప్రారంభోత్సవము

మచిలీపట్నం, జులై 17

బందరు ఆంధ్ర జాతీయ కళాశాల స్వర్ణోత్సవ కార్యవర్గ సభ్యులు యిటీవల శ్రీ కాళీపట్నపు నరసింహమూర్తిగారి అధ్యక్షతను సమావేశమై, భారత ఉపాధ్యక్షులు డా॥ యస్. రాధాకృష్ణన్‌గారిచే ఆగస్టు 3వ తేదీన ఉత్సవములకు ప్రారంభము చేయించుటకు నిర్ణయించిరి. డా॥ రాధాకృష్ణన్ గారి అనుమతి యిచ్చిన వెంటనే పొందినటు తెలుస్తున్నది. ఆ రోజుననే ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు కళాశాల పక్షు ప్రదర్శనను ప్రారంభిస్తారు. కేంద్ర మంత్రులు డా॥ గోపాల రెడ్డి, శ్రీ మూలి, ఆంధ్ర మంత్రి శ్రీ పిఠాపురం రామారావు డా॥ ఎ. కాళేశ్వరరావు మొదలగు ప్రముఖులుకూడా ఈ ఉత్సవములో పాల్గొనెదరని తెలుస్తున్నది. (స్వ వి)

పారశాల సహాయార్థం నాట్య ప్రదర్శనం

కర్నూలు, జులై 17

కర్నూలు తాలూకా పెద్దపాడు గ్రామ మాధ్యమిక పాఠశాల సహాయార్థం ఇటీవల కర్నూలు చాంబర్‌లోనిలో మదరాసు సినిమా స్టార్ పచలకుమారి బృంద నృత్య ప్రదర్శనం ఇచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి సంజీవయ్య నటులను అభినందిస్తూ వారు చేసిన సేవను శ్లాఘించారు. వారికి వెండి కప్పు బహూకరించారు.

సర్వ ప్రజానిధి మహాభారతం

ఆచార్య శ్రీ ఖండవల్లి ప్రశంస

హైదరాబాదు, జులై 17

ఆంధ్ర సాహిత్యంలో అదిమ గ్రంథమైన మహాభారతం విశ్వ విఖ్యాతమైనది మాత్రమే కాదు. అది సర్వ ప్రజలకూ నిధి వంటిది.

"ఆంధ్ర జాతికి మనోవికాసాన్ని, హృదయ వైశాల్యాన్ని కలిగించిన ఉత్కృష్ట కావ్యమది" అంటూ. ఆచార్య శ్రీ ఖండవల్లి లక్ష్మీ రంజనం, ఉస్మానియా విశ్వ విద్యాలయం ప్రారంభించిన ఆంధ్ర మహాభారత పరిష్కృత ప్రతి ప్రచురణ పథకాన్ని ప్రారంభిస్తూ ఉపన్యసించారు.

విశ్వ విద్యాలయ సర్వభాషా శాఖాధికారి ప్రొఫెసర్, అబుల్ ఖాదర్ కూడా సమావేశానికి హాజరయారు.

ఈ పథకానికి ముఖ్యమంత్రి కూడా తమ సంతోషాన్ని తెలిపినట్లు శ్రీ డి. యస్. రెడ్డి తెలిపారు.

ఈ పథకాన్ని నిర్వహించ డానికి ఒక సమరుడైన ఆచార్యుని పూనాలోని భండార్కర్ సంస్థకు పంపాలని శ్రీ ఇ. వి. వి. రాఘవాచార్య సూచించారు ఈ సభలో తమిళ, కన్నడభాషాశాఖాధ్యక్షులు తమ తమ భాషలలోని భారతాలపై ప్రసంగించారు.

సంజీవయ్య ప్రసంగం

(1వ పేజీ తరువాయి)

లకు వ్రాసినలేఖను ఉదహరించారు అధికార్లు, అనధికార్ల పాత్రను దృష్టిలో ఉంచుకొని, ఆచరణ బాధ్యతను ఎంతవరకూ అధికార్లకు అప్పగించాలో పరిశీలించాలన్నారు. అలాగే అనధికార్ల విధులను కూడా పరిశీలించాలన్నారు.

అదేవిధంగా సంసలమధ్య ఉన్న వ్యత్యాసాన్నికూడాగమనించాలంటూ జిల్లా పరిషత్తుల పాత్ర విషయమై నేడు రెండు రకాల అభిప్రాయాలున్నాయన్నారు. రాజస్థాన్‌లో యీ జిల్లా పరిషత్తులు కేవలం ఆచరణ విధులేవీ లేని సమన్వయ సంసలన్నారు. మన రాష్ట్రంలో వీటికి ఆచరణ విధులుకూడా ఉన్నాయి. జిల్లాబోర్డుల వారసత్వం జిల్లా పరిషత్తులకు సంక్రమించడం వల్ల ఆంధ్రలో వాటికి ఒక ప్రత్యేకత ఏర్పడింది. ఏదైనప్పటికీ, కింది సంసల ఇచరణ విధులను ఎంత వరకు పరిమితం చేయాలనేది ఆలోచించ వలసిన ప్రశ్న అన్నారు.

పంచాయితీల స్వేచ్ఛకు భంగం లేకుండా, అవి తమ బాధ్యతలను నిర్వర్తించేటట్లుగాచేయటానికి మార్గాలు ఆలోచించాలన్నారు

పంచాయితీ రాజ్యాన్ని జాతీయ విధానంగా పరిగణించడంలో కేవలం రాజకీయ ఉద్దేశాలేవనీ, అరికారాలు కూడా ఉన్నాయనీ గుర్తించాలన్నారు ప్రజల ఆరికాభివృద్ధిమీద ఆధారపడే పంచాయితీరాజ్యవిజయం ఆధారపడి వున్నదన్నారు. అందువల్ల అభివృద్ధి ప్రణాళికలను కొనసాగిస్తూ, పంచాయితీ సంసల స్వేచ్ఛకు భంగం కలుగని రీతిలో వ్యవహరించి, యీ రెంటినీసమన్వయించేకూర్చాలన్నారు

ఈ కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలంటే పౌనికశక్తుల సన్నిహితమే కూడగట్టుకొని రావాలి అధికార సంసలు సమర్థవంతంగా చేయలేని యీ పనిని పంచాయితీలు నిర్వర్తించ గలిగితేనే యీ కార్యక్రమాలు విజయవంత మౌతాయన్నారు.

అమరజీవి పష్ట్యబ్ది దినోత్సవం

నవంబరు 1న భావసమైక్యతా దినోత్సవంతో పాటు జరపాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాదు, జులై 17

ఈఏడు నవంబరు 1వ భావసమైక్యత దినోత్సవంగాను, అమరజీవి పొట్టి శ్రీరాములు షష్ట్యబ్ది దినోత్సవంగాను పరిణించాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడొక విజ్ఞప్తి చేశారు.

శ్రీ సంజీవయ్య, పొట్టి శ్రీరాములు షష్టిపూర్తి ఉత్సవ సంఘానికి అధ్యక్షులు కూడా.

శ్రీ సంజీవయ్య తన విజ్ఞప్తిలో ఇలా అన్నారు: 1930లోనే కాంగ్రెస్ దేశాన్ని భాషా ప్రయుక్త రాష్ట్రాలుగా విభజించాలని తీర్మానించింది. ప్రజాస్వామ్యము, పంచాయతీ రాజ్యము విజయవంతం కావాలంటే ప్రజలు రాజకీయ ఆర్థికవ్యవహారాలలో చురుకుగా పాల్గొనాలి. వారికి తెలిసిన భాషలో యీ వ్యవహారాలు నడిస్తేనే ఇది సాధ్యమవుతుంది. దేశంలో అక్షరాస్యత బాగా హీనస్థితిలో ఉన్నది. రెండు మూడు భాషలు నేర్చుకో గలిగిన స్థితిలో ప్రజలు లేరు. అందువల్ల దేశాన్ని భాషా ప్రయుక్త రాష్ట్రాలుగా విభజించటం అవసరమైంది

ఇప్పుడు భారతీయసంస్కృతి సంప్రదాయమైన భిన్నత్వంలో ఏకత్వాన్ని పునరుద్ధరించాలి. అందుకు భావసమైక్యత అవసరం. అంతేగాని భౌగోళిక సమైక్యతకాదు.

అమరజీవి పొట్టి శ్రీరాములు తన జీవితాన్ని తను నమ్మిన సిద్ధాంతం కోసం త్యాగం త్యాగం చేసిన మహాపురుషుడు ఆయన తన నిరాహారదీక్ష ప్రారంభించడానికి ముందు ఇలాఅన్నారు: నేనా దీక్షను ఆంధ్రుల దృష్టిలో పెట్టుకొని ప్రారంభించడంలేదు భాషా ప్రయుక్తరాష్ట్రాలనే శాంతియుతంగా అభిప్రాయపడి చెందాలనే నా కాంక్ష"

నవంబరు 1 న ఆంధ్రులు తమ లక్ష్యాన్ని సాధించారు. అదే రోజున అమరజీవికి 60 ఏండ్లు నిండుతాయి. అందువల్ల యీ ఏడు నవంబరు 1 కి భావసమైక్యత దినోత్సవంగాను, అమరజీవి శ్రీరాములు షష్టిపూర్తి దినోత్సవం గాను పరిగణించి రాష్ట్ర మంతటా యీ ఉత్సవాన్ని జరపాలని శ్రీ సంజీవయ్య విజ్ఞప్తి జేశారు.

గూడూరు సమితి కార్యకలాపాలు

గ్రామాభివృద్ధికి రు. 20 లక్షలు

గూడూరు, జులై 17

ఈ గ్రామములో నిర్బంధ ప్రాథమిక విద్యావారోత్సవములలో అధికార, అనధికార ప్రముఖులేపలు పాల్గొని తల్లిదండ్రుల బాధ్యతలను వివరించి వివిధ విద్యాపథకాలను చేర్చుకొన్నారు.

గూడూరు సమితిలోని ఉపాధ్యాయులకు శిక్షణ శిబిరములు నడిపిరి ఇవి ఉపాధ్యాయులకు అనేక విధముల ఉపకరించినవి.

తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలంలోరు 20 లక్షలపైగా సమితిలోని గ్రామాలఅభివృద్ధికికేటాయిస్తూ తీర్మానించారు. వ్యవసాయ, బావి పోషణలకు రు, 3 లక్షలు కేటాయించారు. ప్రణాళిక విశేషాలను బూరగడ్డ నిరంజనరావు, చిర్రావూరి నాగభూషణా చార్యులు వివరించారు

ఆంధ్ర భూమి

జనవాణి

హైదరాబాదు నగరంలోని ఆయుర్వేద కళాశాల పరిస్థితి

ఆకాశవాణి

బుధవారం జులై 19

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ప్రసారము 1

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7.00 తెలుగులో వార్తలు 7-15 బాలసు॥బ్రహ్మణ్య భాగవతార్, 7-45 సంగీత శిక్షణ 8-00ఆంగ్లమునవార్తలు 8-15 హిందీలోవార్తలు 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ 8-45 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు (తెలుగు) 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12.30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1.00 మహిళా సమాజం, 1-30 పి ఎస్. రామలింగం: పిఠార్. 1.50 తెలుగులో వార్తలు, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉర్దూలో వార్తలు, 2.20 హైదరాబాద్ బి వలె. 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా॥ 6-00 సాయిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో కడంబ కార్యక్రమము 7.00 తెలుగులో వార్తలు 7-15 ప్రసంగం (హిందీ) 7-30 శ్రోతలు కోరిన పాటలు, 8-00 లయతప్పిన మనుష్యులు,8-45 పి. ఎస్. రామలింగం: పిఠార్ రాగ: హంసధ్వని. 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 ఉర్దూలో వార్తలు, 9-50 బృందగానం, 10-00 పి. ఎస్. రామలింగం: పిఠార్, 10.15 సుబ్బ వంగీత్ 1-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

ఉ॥ ప్రసారము 2

49.02 మీ (6120 కిలోసై)

6.30 హైదరాబాదు ఎ వలె. 8-45 ప్రసార సమాప్తి.

మ॥ ప్రసారము 2

42.02 మీ (7140 కిలోసై)

11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 కారినెట్ : నిలయవిద్యానుడు, 12.30 హైదరాబాద్ ఎ వలె. 2.00 వి. బాలసుబ్రహ్మణ్య భాగవతార్, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ ప్రసారము 3

60.12 మీ (4990 కిలోసై)

6.00 హైదరాబాద్ ఎ వలె, 6-10 గ్రామసుల కార్యక్రమము, 7-05 తెలుగులో వార్తలు. 7-15 గ్రామసుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 సంగీత నాటకగీతాలు, 9.30 హైదరాబాద్ ఎ వలె. 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ప్రసారము 1

ఉ॥ 6-30 సుభోదయం, 6-35 భక్తి రంజని (హైదరాబాద్ నుండి రిలే) 6.55 ప్రసార విశేషాలు 7-00 తెలుగులో వార్తలు 7.15 హైదరాబాద్ వలె 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ॥ 11.30 లలిత సంగీతం, 11.40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదునుండి రిలే) 12-10 విజ్ఞ: నిలయవిద్యానుడు 12-30కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే) 1.30 శిశు సర్వశాస్త్రి : పయొలిన్ 1.50 తెలుగులోవార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా॥ 6.00 సాయిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7.00 తెలుగులోవార్తలు 7-15 గ్రామసుల కార్యక్రమము 7.30 బొమ్మరిలు పాటలు 7.45 లలిత సంగీతం: 8.00 నాటిక (హైదరాబాదునుండి రిలే) 8.30 ఎ ఐ ఆర్. వాద్య బృందం 8.45 సన్నిహిత వంగీత సంప్రదాయాలు 9.00 ఆంగ్లమున వార్తలు 9-15 లలితసంగీతం : 9-50 శిశు సర్వశాస్త్రి : పయొలిన్ 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

నెల్లూర్ జులై 17

కటారు కాంగ్రెస్ నాయకులను పారిపుండి తొలగించి నిరయాన్ని ఉపసంహరించుకోవాలని నెల్లూరు జిలా కాంగ్రెస్ సంఘ అత్యవసర సమావేశంలో తీర్మానించారు.

అర్యా

హైదరాబాద్ లోని ఆయుర్వేద కళాశాలలో నిరుడు డిగ్రీ కోర్సును ప్రారంభించారు. దానికి కావలసిన అర్హత ప్రకారం పి యు. పి. విద్యార్థులు కావలసినవి ప్రకటించారు కాని, మరి ఏ కారణము చేతనో హెచ్ ఎస్. సి. వారిని గూడ తీసుకొందుమని ప్రకటించారు అతదనంతరము పి. పి సి (పి.ఆయుర్వేదిక్) కోర్సు ప్రారంభించి కుద ఆయుర్వేద మణి పి. పి. సి. తదుపరి కి సంవత్సరములు. మొత్తము చదువవలసిన సంవత్సరములు ఆరు సంవత్సరములు. ఇప్పటివరకు డిగ్రీయా డిప్లమోయా తెలుపలేదు. ఇంత వరకు తెలుప నందున కొంత మంది విద్యార్థులు మానివేశారు. ఇప్పుడు శేష లోపు విద్యార్థులు గూడ భయపడుతున్నారు. ఇంతవరకు ఈ శుద్ధ ఆయుర్వేద పిలబస్ మరియు దాని ఫలితాలు తెలుపనందున వేరువారికి భయముగా యున్నది.

ప్రభుత్వం వెంటనే చర్య తీసుకొని మద్రాసులో ప్రారంభించిన శుద ఆయుర్వేద డిగ్రీ కోర్సు వలె నడిపిన బాగుండును ఈ క్రింద విషయములపై ప్రభుత్వము వెంటనే చర్యలు తీసుకొనిన, చేరిన విద్యార్థులకు, నేరలోన విద్యార్థులకు మేలుచేసిన వారగుదురు.

డిగ్రీకోర్సుకు అర్హత గలవారికి ఈ సంవత్సరము చేర్చుకొనుట

డిగ్రీయా, డిప్లమాయా వెంటనే తెల్పుట డిప్లమా అయిన ఆరు సంవత్సరములు చదువ వలయునా?

డిప్లమా అయినచో ఎమ్ బి బి ఎస్ వారితో సమానముగ గుర్తింతురా?

సాధ్యమయినంత త్వరలోచేయగల ఈ సంవత్సరమే, ఆయుర్వేద కళాశాలను విశ్వవిద్యాలయం తీసుకొని మద్రాసులోయున్న విధముగ శుద్ధ ఆయుర్వేదకోర్సును ప్రారంభించుట మరియు పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సును గూడా పెటిన పూర్వమువలె ఈ ఆయుర్వేద వేదమునకు ఉపనేదమైన ఆయుర్వేదము తిరిగి అష్టాంగ పరిపక్వమై ప్రకాశించ గలదు.

అప్పటి వరకుగాని ఈ ఆయుర్వేద శాస్త్రము అభివృద్ధి పొందజేయుట కావున ప్రభుత్వము వెంటనే భవిష్యత్ గల ఆయుర్వేద విద్యార్థులకు మేలు జేసెదరని ఆశించుచున్నాము లేకున్న విద్యార్థులలో అసంతృప్తి బయలుదేరి రాబోవు పరిణామములకు గూడ వారు ఎదుర

సోషలిస్టు సమాజానికి సహకార సంఘాలు ప్రాతిపదిక

ప్రణాళికాసంఘ సభ్యులు శ్రీ శ్రీమన్నారాయణ్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జులై 17

ప్రణాళికాసంఘం సభ్యులు శ్రీ శ్రీమన్నారాయణ్ ఇచోటిలో రాజపురా లోక్ కార్యక్షేత్ర వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ, సోషలిజం ప్రజాస్వామ్యాలకు అంకితమై, ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థలో సహకారరంగం చాలా ప్రముఖపాత్ర వహించవలసి ఉన్నదనీ, ఈ దృష్ట్యా భారత్ సేవక్ సమాజ్‌క్రింద నిర్వహించబడే లోక్ కార్యక్షేత్రాలన్నీ సమాజాభివృద్ధి బ్లాకులలోని గ్రామ సహకార సంఘాల సంపూర్ణ సహకారాన్ని సాధించాలనీ, అన్నారు.

తృతీయ ప్రణాళికా కాలంలో సహకారోద్యమ ప్రభావం పోస్టాఫీసు రంగాలలో ప్రవరించగలదనీ, ఈ ప్రణాళికాకాలంలో ప్రాథమిక సహకార సంఘాల సంఖ్య సుమారు 240,000 కు పెరగగలదనీ, ఈ సంఘాలలోని మొత్తం సభ్యులసంఖ్య 17 మిలియన్లనుండి తృతీయ ప్రణాళిక అంతంనాటికి సుమారు 37 మిలియన్లకు పెరుగుతుందనీ చెప్పారు.

తృతీయ ప్రణాళికాంతం నాటికి 330-కోట్ల రూ. స్వల్పకాలిక మధ్యకాలిక పరపతి, సుమారు 150 కోట్ల దీర్ఘకాలిక పరపతి లభించగలదని చెప్పారు. ఇంతేగాక ప్రాథమిక సహకార సంఘాల వాటా మూలధనం 1959-60 లో రూ. 42 కోట్ల నుంచి తృతీయ ప్రణాళిక చివరి సంవత్సరం కా రూ. 85 కోట్లకు పెరుగుతుందన్నారు.

దీర్ఘకాలిక పరపతిని పెంచగలంతలో వ్యవసాయాభివృద్ధి ఆర్థిక అర్హోత్పత్తి వేతనాల్పాలనే, వ్యక్తి పొదుపును గురించి రిజర్వుబ్యాంకు గవర్నరుగారు ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతోందనీ, ఎక్కువ పెట్టుబడి అవసరమయే అధికోత్పత్తి పథకాలకు తక్కువ వడ్డీరేటుతో రుణాలు ఇస్తుందని వడ్డీరేటును ఇచ్చే రుణాలు కేంద్ర సహకార బ్యాంకులద్వారా వసూలు చేయబడతాయనీ, వెల్లడించారు.

సహకార మార్కెటింగు సొసైటీల సంఖ్య కూడా బాగా పెరుగుతుందని గ్రామీణ గ్రామీణ గిడ్డంగుల సంఖ్య ప్రస్తుతం 5 విశ్వాలో ఇప్పటికున్న 1,000 నుండి సుమారు 5,200 కు పెరుగుతుందనీ శ్రీ శ్రీమన్నారాయణ్ అన్నారు.

పట్టణ కేంద్రాల సహకార సంఘాలు కూడా అభివృద్ధిఅవుతాయనీ, తృతీయ ప్రణాళిక కాలంలో పారిశ్రామిక సహకార సంఘాల సంఖ్య 80,000 నుండి 40,000 కు పెరుగుతుందనీ, వ్యవసాయేతర వృత్తి కొలగించేందుకు కూడా వివిధపాయిలో కార్మిక, నిర్మాణ సహకారసంఘాలు ఏర్పాటు చేయబడతాయనీ, ఆయన వివరించారు.

రైళ్లలో విద్యార్థులకు సౌకర్యాలు

నిబంధనలు సడలింపు

న్యూఢిల్లీ, జులై 17

కళవలలో స్వనలాలకు వెళ్ళే విద్యార్థులు రైళ్లలో తగ్గింపుధార్జీ వ్యయాలు పొకర్యాలను ఎట్టిఇబ్బంది లేకుండా వినియోగించుకొనే నిమిత్తం ఆసౌకర్యాలకుసంబంధించిననిబంధనలను మరికొంత సడలించడానికి రైల్వేబోర్డు నిర్ణయించింది.

తమతో వ్యయాణపు టికెట్టుకొనం పూర్తిచేసి పంపవలసిన నిర్ణీత ఫారములు యికముందు స్కూళ్ళు, కళాశాలలు కలవలకోసం మూసివేయడానికి ముందు 15 రోజులలోగా ఎప్పుడైనా స్వీకరించబడతాయి. ఆ ఫారములు విద్యాసంస్థల అధిపతుల నుంచి ఆయా స్టేషను మాస్టర్లకు వ్రాసే లేఖలపంటివే కాబట్టి, విద్యార్థులకు బదులు ఆ విద్యాసంస్థకు చెందిన గుమాస్తా వాటిని పూర్తిచేసి వాటన్నింటినీ ఆయా స్టేషన్లకు పంపవచ్చును ఇందువల్ల ఆయా స్టేషను మాస్టర్లు ఆ ఫారములలోని అంశాలను పరిశీలించడం తేలిక అవుతుంది. వాటిలో లోపాలుండి ఒకవేళ ఆ ఫారములను తిప్పివేసినా తిరిగి కొత్తఫారములను పూర్తిచేసి పంపే సౌకర్యం విద్యార్థులకూ వుంటుంది.

సక్రమంగావున్న ఫారములపై ఆ స్టేషనుయొక్క ముద్రవేసి వాటిని తనిఖీచేసినట్లు దానిమీద వ్రాస్తారు విద్యార్థులు టికెట్టు కొనుక్కునే టప్పుడు ఆ ఫారములమీద తమ సంతకంమాత్రం చేసి బుక్కింగు క్లర్కుకు యిచ్చి టికెట్టు తీసుకోవచ్చును.

బుక్కింగు ఆఫీసులలోరద్దీ తగ్గించడానికి, ప్రయాణంచేసే రోజుకు 5 రోజులు ముందునుంచి ఆ ఫారములు దాఖలుచేసి టికెట్టు పొందే ఏర్పాటు చేయబడింది.

రైల్వే డివిజనల్ ఆఫీసులనుంచి విద్యాసంస్థలు కలవలకు ఎంతో ముందుగానే యీ ఫారములను తెప్పించుకోవచ్చును.

అఖిలభారత నిద్యార్థి స్థాయి సంఘం

శ్రీ గోవర్ధనరెడ్డికి స్థానం

హైదరాబాదు, జులై 17

అఖిలభారత యువజన కాంగ్రెస్ ఆధ్వరం వహించిన అఖిలభారత విద్యార్థి మహాసభలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయ విద్యార్థి ప్రతినిధి బృందం, ఢిల్లీ నుండి నిన్నటిరోజు నగరానికి తిరిగి వచ్చింది.

ఈ ప్రతినిధి బృందంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘాధ్యక్షులు శ్రీ పాల వాయి గోవర్ధన రెడ్డి, ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రాధాకృష్ణారెడ్డి, అధ్యక్షులు శ్రీ శంకర్ వారాయణ్ మేల్కోటి ప్రభృతులున్నారు.

అఖిలభారత విద్యార్థి స్థాయి సంఘంలోని 13 మంది సభ్యుల్లో ఒకరుగా శ్రీ గోవర్ధనరెడ్డి ఎన్నిక అయ్యారు.

ఆకాశవాణి విద్యార్థి కార్యక్రమాలలో కొత్తవిశేషాలు

హైదరాబాదు, జులై 17

జులై7వతేదీ నుండిమళ్లీవిద్యార్థుల కార్యక్రమాలు ప్రారంభం అయినాయి. ఈ సంవత్సరం కొన్ని కొత్త ఏర్పాట్లు జరిగినవి. వ్యధానోపాధ్యాయులకు వానిని గుర్తించి విద్యార్థులకు తెలియజేయ వలసిందిగా ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

"స్టూడెంట్స్ సూపాఫ్‌అవర్" అనే అంశం వదిహేను రోజులకొకసారి ఉంటుంది. ఇది అరగంట కార్యక్రమం. దీనిలో విద్యార్థుల రచనలు ప్రసారం చేయబడుతాయి. విద్యార్థులు తాము వ్రాసిన పద్యాలు గేయాలు, కథలు, హాస్య ప్రసంగాలు, ఏవైనాసరే, ఆకాశవాణికి పంపితే, వాటిలో ఉచితమైనవాటిని ఏరి వారు ప్రసారం చేస్తారు.

మరొకవిషయం. ఆ అరగంటకు సరిపోయే కార్యక్రమము పాఠశాలవారే నిర్ణయించుకోవచ్చు. సంగీతం బుర్రకథ, రూపకం, వినోదకార్యక్రమం, హాస్యప్రసంగం, పద్యపఠనం, కథాకథనం, స్వగతము మొదలైన వానిలో కొన్నిటిని తీసుకొని అరగంటకు సరిపోయే కార్యక్రమం తయారు చేసుకొని, ఆ కార్యక్రమం రేడియో ద్వారా ప్రసారం చేయడానికి సంబంధులైన రేడియో అధికారులకు తెలియపరిస్తే, వారు ఆ పాఠశాలకు వచ్చి గానీ, లేక పాఠశాల వారిని ఆకాశవాణి కేంద్రానికి ఆహ్వానించి గానీ, ఆ కార్యక్రమం రికార్డు చేయించి తరువాత ప్రసారం చేస్తారు.

"స్వాతంత్ర్యసిద్ధి." 'ప్రభాపరుద్రుడు,' 'ఫ్రెంచ్ విప్లవము' అనే నాటికలు ఈ టరంలో ప్రసారం కావలసి ఉంది. ఉపాధ్యాయులుపెన ఉదహరించిన వానిలో ఏ ఒక్క దానినైన తీసుకొని, పన్నెండు నిమిషములకు సరిపోయే రూపకం వ్రాసి ఆకాశవాణి అధికారులకు పంపవచ్చును. అట్లు పంపే నాటిక ప్రసారం కావలసిన తేదీకి ఒక నెల ముందు గానే వారికి చేరవలెను. ఉపాధ్యాయులు ఈ విషయం జ్ఞాపకం ఉంచుకొని సకాలంలో రూపకాలను పంపవలసి ఉంటుంది.

శ్రీనివాస్‌కు వీడ్కోలు

మచిలీపట్నం, జులై 17

బందరులో, ప్రాంతీయ వ్యాపార నౌకల అధికారిగా గత ఆరేండ్లనుండి ఉంటూన్న శ్రీ ఆర్. శ్రీనివాసన్ టూటికోరన్‌కు బదిలీ అయిన సందర్భంలో, స్థానిక శ్రీ విశిష్టాద్వైత మండలి, శ్రీ యతిరాజమహిళా సేవా మండలుల అధ్వర్యాన వీడ్కోలు సభ జరిగింది. అధ్యక్షత వహించిన శ్రీ యస్. తిరువేంకటాచారి శ్రీనివాసన్‌గారి పాండిత్య ప్రకర్షను కొనియాడారు.

శ్రీ శ్రీనివాసన్ కృతజ్ఞత తెలిపారు. (మ. వి.)



నిజాం ధర్మవంతవారు ఇచ్చిన రు. 30 లక్షల విరాళంతో నగరంలో వికలాంగులకోసం నిర్మిస్తూన్న చికిత్సాలయానికి కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ గత శనివారంనాడు శంకుస్థాపన జరిపినప్పుడు తీసిన చిత్రం

పోర్చుగీసు సైనికులతో తిరుగు బాటుదార్ల పోరాటం

—:(o):—

400 మంది ఆఫ్రికన్ల మరణం

లువాండా అంగోలా జులై 17

అంగోలాలోని నంబువాన్ కాంగో ప్రాంతంలో ఆఫ్రికన్‌తిరుగుబాటు దారుపోర్చుగీసు సైనికులకు గత48గంటలుగాజరుగుతున్న పోరాటంలో పోర్చుగీసు సైనికులు ఇంతవరకు 14మంది మరణించారు. 34 మంది గాయపడ్డారు.

ఆఫ్రికన్లు 400 మంది మరణించినట్లు అంచనావేశారు.

వేలాదితిరుగుబాటు దార్లనుపోర్చుగీసుసైనికులు యీప్రాంతంలో చుట్టుముట్టేశారు.

ఆఫ్రికను తమపైచుట్టుముట్టేస్తున్న సైనికులను ప్రతిఘటించి నిరోధించడానికి ప్రయత్నాలు జేశారు. తిరుగుబాటుదార్లు బాగాసాయుధులై ఉన్నారనీ, వారినినడిపించె అధికారుకూడా నమర్థులేననీ లువాండానుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

క్విఖాబా ప్రాంతంలో వెయ్యిమంది తిరుగుబాటుదార్లు పోర్చుగీసు దళాలతో హోరాహోరీగా 6గంటలు పోరాడారు.

తిరుగుబాటుదార్లపై బాష్పవాయు ప్రయోగం

డోలా, కిట్వెలలో ఆఫ్రికనతిరుగుబాటును అణచేందుకు పోలీసులు భాష్పవాయు ప్రయోగం చేశారు. తాతుకి మడమలతో తిరుగు బాటుదార్లను బాదారు.

20మందిఆఫ్రికన్లను అరెస్టుచేశారు 10మందినిఅస్పత్రిలోచేర్చారు. పోలీసులు గస్తీతిరుగుతూ శాంతినికాపాడుతున్నారు,

రోడీషియన్ ఫెడరేషన్‌లో తయారైనబీరును బ్రాగడం పట్ల కిట్వెలోని ఆఫ్రికన్లు తమ అధికేపణ తెలియచేస్తున్నారు,

విశ్వామిత్రకు వరదలు

తీరప్రాంతాలు జలమయం

బరోడా, జులై 17

భారీ వర్షాలవల్ల బరోడా పట్టణ మధ్యంగా ప్రవహించే విశ్వామిత్ర నది అకస్మాత్తుగా పొంగడంతో ఆ ఒడ్డున నివసించే వారు తమ గృహాలను వెంటనే ఖాళీ చేయవలసిన పరిస్థితి ఏర్పడింది.

ఈ ప్రాంతాన్ని ఖాళీ చేసేటంలో ప్రజలకు పోలీసులూ, సురపాలక సంఘం వారూ సహాయ పడ్డారు. ఈ నదిపై ఉన్న వంతెనలన్నీ మునిగిపోయిన కారణంగా మోటారు ప్రయాణాలకు అంతరాయం కలిగింది.

అనువత్రిలో వరద నీరు ప్రవేశించిన కారణంగా క్రింది అంతస్తులో నున్న రోగులను పైఅంతస్తుకు చేర్చారు.

పాఠశాలలూ, ఫ్యాక్టరీలు నేడు మూసివేశారు, కార్యాలయాలకు కొద్దిమంది మాత్రమే హాజరయ్యారు.

ఉదయం పది గంటలనుండి వరద నిమిషనిమిషానికి ఉధృతమవుతూనే ఉంది. సురక్షిత ప్రదేశాలకు ప్రజలను చేర్చటానికి సిబ్బంది సిద్ధంగా ఉంది.

అజ్వామైన్ రిజర్వాయరు పై నుంచి నీరు విపరీతంగా ఈ నదిలో పడుతుంది. ఈ రిజర్వాయరులో ప్రమాద సూచిని దాటి ఒక అడుగు పైగా నీరు ప్రవహిస్తున్నది.

3నెలల పసిపాపతో సహా నిండు కుటుంబం హత్య

నాగపూరు, జులై 17

బుల్ఢానా జిల్లాలోని అంద్రి గ్రామంపై ఒక బందిపోటుముఠా దండెత్తి 9నుండి గల కుటుంబాన్ని 3నెలల పసిపాపతో సహా దారుణంగా హత్య చేసినట్లు తెలుస్తున్నది.

ఈ ముఠా ఎటునుంచి వచ్చి ఎటు పోయిందో ఎవరికీ తెలియటంలేదు.

ఈ వార్త చెవిని పడగానే పోలీసు డివ్యూటీ ఇనస్పెక్టరు జనరలు శ్రీ పి జి. వి. మిరాండా హుటాహుటిన ఈ ప్రదేశానికి వచ్చారు.

ఉస్మానియా సిబ్బందికి వేతనాలసంఘం స్కేళ్ళు

అమలుపరచని పక్షంలో ఆగస్టు ఒకటినుంచి నిరాహారదీక్ష

హైదరాబాద్, జులై 17

ఉస్మానియా విశ్వవిద్యాలయ సిబ్బందికివేతన సంఘశిఫార్సులవల్ల కలిగేలాభాలను వేటినీయాజమాన్యం అనువర్తింపనందుకు నిరసనగా, విశ్వవిద్యాలయ సిబ్బంది సంఘ ఉపాధ్యక్షులు శ్రీ యం. ఏ. కరీమ్, ప్రధాన కార్యదర్శి శ్రీ షహబ్ ఉద్దీన్ వచ్చే నెల 1 నుండి నిరశన వ్రతం పాటించాలని ఈ సిబ్బంది సంఘం నిన్నటి అత్యవసర సమావేశంలో తీర్మానించింది.

ఈ ఉస్మానియా విశ్వవిద్యాలయ సంఘం అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సంస్థకు అనుబంధమైనది. తమ సంఘ అధ్యక్షులు శ్రీ జి. వెంకటస్వామి, అఖిలభారత సంఘపు అధ్యక్షులుగా ఎన్నికైనందుకు అభినందన తీర్మానం మరొకటి ఈ సమావేశంలో ఆమోదించటం జరిగింది.

ఆచార్య రంగా సూచన

(1వ పేజీ తరువాయి)

రూపకాలు లేకుండా పోయాయనీ శ్రీరంగా వివరించారు. కిసాన్ సంసలు అనేకం పెద ఎత్తున అందోళనసాగించినఫలితంగా కేంద్రప్రభుత్వం దేశవ్యాప్తంగా సంభవించే భారీ ప్రమాదాల నిధిని ఏర్పరచింది గానీ రాష్ట్రప్రభుత్వాలు యిష్టమయ్యే పక్షంలో ఈ నిధిలో భాగస్వామ్యం వహించవచ్చు నంటూ ఒక ప్రతిపాదన చేసిందనీ, కాని కేంద్రం తన వాటాను నిధిలో చేర్చటంలో విఫలమయిందనీ వీరు విమర్శించారు.

ఈ నిధికి ప్రతి రాష్ట్రప్రభుత్వం కొంత ధనాన్ని తప్పకుండా విరాళమివ్వాలనీ, ఆ విరాళం కనీసం అయారాష్ట్రాల వార్షిక బడ్జెట్‌లలో కనీసం 5శాతం వుండి తీరాలనీ, అదే పద్ధతిలో కేంద్రం కూడా వాటా తీసుకోవాలనీ, అలాటి విధానం ప్రాతిపదికగా జాతీయనిధి ఏర్పరచటం అత్యవసరమనీ ఆచార్య రంగా వివరించారు.

తరచూ కల్గుతున్న పలుమహోపద్రవాలకారణంగా దేశంలో వివిధ ప్రాంతాలో అనేకవేలమంది రైతులు పైరు, పంట, గృహాలు, పశువులు కోల్పోవటమేగాక, పాలా రకాలుగా వ్యావసాయిక ఖర్చు వెచ్చాలు నష్టపోయారనీ, వీరికి ఆర్థికసహాయం యితోధికంగా చేయవలసి వుంటుందనీ శ్రీ రంగా అభిప్రాయపడ్డారు.

ఈ నిధిఏర్పాటయ్యేలోగా ప్రజలు బాధితులకూ, నిర్వాసితులకు విరాళాలిచ్చి తోడ్పడాలని విజ్ఞప్తిచేస్తూ,రాష్ట్ర గవర్నర్లు సహాయ కార్యక్రమాలకు అవసరమైన ఆర్థికసహాయం చేయగలరనే ఆశాభావాన్ని ఆచార్యరంగా వెలిబుచ్చారు.

తెలంగాణా భూములు: కొనుగోలు బిల్లుపై విమర్శ

తెలంగాణా ప్రాంతంలోని భూములను బయటవారు కొనుగోలు చేయరాదని రాష్ట్రప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టనున్నబిల్లుపై విషయం ప్రస్తావిస్తూ "ఆంధ్రప్రదేశ్ సమైక్యతకు తీవ్ర ప్రతిబంధకమనీ, తెలంగాణా వారు, ఆంధ్రులనే భేదాన్ని సృష్టించటానికై పూనుకున్న ఒక గృహిచ్ఛిద్రకారణ భూతమనీ' యీ రకం బిల్లును ప్రవేశపెట్టటంవల్ల జాతీయ సమైక్యతపై అనుకూలం వ్యవసంగించే నీరి నిజాయితీ, అర్థత శంకించవలసి వస్తున్నదనీ" ఆచార్య రంగా ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

"భారత రాజ్యాంగాన్ని పఠించిన వారందరికీ తెలుసుకున్నవారికి యీ బిలు ఆశ్చర్యాన్ని కల్గించటమే గాక హృదయాఘాతంగా తగులుతుంది" అన్నారు శ్రీ రంగా.

రాష్ట్ర గవర్నర్; శాసన పరిషత్ సభ అధ్యక్షులు, యిలాటి భిన్నత్వ సృజనాకారణమైన, అనైక్య జాపోత్సాహకరమైన, బిలును అదిలోనే తోసివేయగలరనీ, తమ అమోదాన్ని నిరాకరించగలరనీ, ఆచార్యరంగా ఆశాభావం వెల్లడించారు.

గరిష్ట కమతాలను నిర్ణయించి భూ స్వామ్య నిక ఒక పరిమితి నేర్పరచినప్పుడు తన అధికారానికిమించి ఎవ్వరూ ఎక్కువ భూమిని కొనుగోలుచేసి అధీనంలో వుంచుకుంటారని భయపడవలసిన అవసరమేముందని శ్రీ రంగా ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన మరుక్షణంనుంది ఆంధ్ర, తెలంగాణాల ఐక్యతకి కాంగ్రెస్ పార్టీ అడ్డుపుల్లలు వేసేనే వున్నటు అనిపిస్తూ వుందనీ శ్రీ రంగా విచారం వెలిబుచ్చారు. తెలంగాణాల ప్రజలు తమ భూమిని వర్తమానకాలంలో వున్న మంచి ధరలకు అమ్ముకునే హక్కును భంగపరచటానికి ఈ బిలు ప్రవేశపెట్టుతున్నట్లుగా తమ అభిప్రాయంగా ఆచార్య రంగా వివరించారు.

సహకార వ్యవసాయం

వ్యవసాయం నిత్యజీవితాధారంగా ప్రజలు మనుగడ సాగించే ఆంధ్ర ప్రదేశ్‌లో కాంగ్రెస్‌పార్టీ సహకార వ్యవసాయాన్ని ప్రధాన ఎన్నికల సమస్యగా ప్రజలముందుంచి పోటీకి నిలవడం తనకు చాలా సంతోషాన్ని కల్గించే విషయమని ఆచార్య రంగా అన్నారు.

పంజాబీ సుబాను కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సమస్యలో అతి ముఖ్యమైన దానిగా అంగీకరిస్తున్నామని కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదుర్ శాస్త్రి చేసిన ప్రకటన ముదావహమైనదని శ్రీ రంగా వ్యక్తీకరించారు.

నాగపూర్ తీర్మానం ప్రాతిపదికగా ఒరిస్సా మధ్యాంతర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేయనందుకు ఆచార్యరంగా విచారం వెలిబుచ్చారు.

కాంగ్రెస్ "మొసలికన్నీరు"

కాంగ్రెస్ వారు తగిన ప్రతిపక్షంలేదని కాస్త "మొసలి కన్నీటి" విషయం ప్రస్తావిస్తూ శ్రీ రంగా, శ్రీమాన్ చక్రవర్తి రాజగోపాలాచారి సూచించినట్లు కాంగ్రెస్ ప్రభుత్వాలు అన్ని రాష్ట్రాలోనూ ఎన్నికలకు 6 నెలలు ముందుగా రాజీనామాలు చేసి నట్లైతే పోటీచేసే అన్ని పార్టీలూ తమ ఎన్నికల ప్రణాళికనూ, కార్యక్రమాలనూ ప్రజల ముందుంచి వరైన తీర్పుపొందే అవకాశం లభిస్తుందనే సత్యాన్ని ఆ పార్టీ గుర్తిస్తే బాలునని స్పష్టంగా వక్కాణించారు.

పార్లమెంటు సమావేశాన్ని కటాంగా ప్రతినిధులు బహిష్కరించే సూచన

హఠాత్తుగా పోంబే అస్వస్థుడైనట్లు ప్రకటన

ఎలిజబెత్‌విల్లీ, జులై 17

హఠాత్తుగా జ్వరంవచ్చినందున కటాంగా అధ్యక్షుడు మోయిసే పోంబేను కొన్నిరోజులపాటు మంచంలోనుంచి కదలరాదని నేడిక్కడి ప్రకటించారు.

లియోపాల్డ్‌విల్లీలో జరగనున్న కాంగో పార్లమెంటు సమావేశానికి కటాంగా ప్రతినిధులను పంపాలా వద్దాఅనే విషయం పోంబే నేడు నిర్ణయించగలరని అనుకొన్నారు.

ఆయనకు ఈ విధంగా జ్వరం రావటానికి బహుశా పని భారమే కారణం కావచ్చునని ప్రభుత్వ ప్రకటన తెల్పినది.

లియోపాల్డ్‌విల్లీలోనిర్బంధంనుంచి విముక్తిపొంది గతనెలాఖరులో ఇక్కడికి వచ్చిన పోంబేకు రెండునెలల పెలవు ఇచ్చారు. కాని అది పూర్తిగా వినియోగించు కోకుండానే ఆయన తిరిగి పనిలో చేరారు.

కాంగో శిఖరాగ్ర సమావేశానికి కాను లియోపాల్డ్‌విల్ వెళ్ళదలచుకోలేదని పోంబే అన్నటు కటాంగాలో సమితి ప్రతినిధి కోవార్ ఓబ్రియన్ అన్నారు. శిఖరాగ్ర సమావేశం కామివాలో జరగాలని పోంబె సూచించారు. కాని కామినా రావటానికి కనవుబూ ఇదివరకే నిరాకరించారు అంటే కాంగో పార్లమెంటుకు కటాంగా ప్రతినిధులు హాజరు కారన్నమాట ఎందుకంటే ముందుగా శిఖరాగ్ర సమావేశం జరిగితే తప్ప తమ ప్రతినిధులను పార్లమెంటుకు పంపబోమని పోంబే షరతు విధించారు.

విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ ఓబ్రెయిన్ మాపద ఉన్న సాధనలన్నీ ఓడిపోయాయని అన్నారు. ఓబ్రెయిన్ ఆరు రోజులలో నాలుగుసార్లు పోంబేను కలిసారు మూడు రోజుల క్రితం సమాలోచనల నిమిత్తం లియోపాల్డ్‌విల్లీకి వెళ్లారు. ఆయన నిరాశాభావాన్ని వ్యక్త పరచారు.

కటాంగాకు సమితి అంతిమ హెచ్చరిక

ఉత్తర కటాంగాను తటస్థ ప్రాంతంగా ప్రకటించి, ఆ ప్రాంతం నుంచి కొన్ని సైనిక దళాలను ఉపసంహరించుకోవాలని ఆదేశిస్తూ సమితి తమకు 36 గంటల అంతిమ హెచ్చరిక (వంటిది) చేసినదని కటాంగా అంతరంగిక వ్యవహారాల మంత్రి మునుంగో అన్నారు.

ఈ కోర్కెకు కటాంగా ప్రభుత్వం అంగీకరించజాలదని విలేకరుల గోష్ఠిలో ఆయన ప్రకటించారు.

దేశంలో తయారైన ట్రాన్స్‌ఫార్మర్లు

ఇండోర్, జులై 17

భోపాల్‌లోని భారీ విద్యుత్పరికరాల కర్మాగారంలో తొలిసారిగా తయారైన ఆరు ట్రాన్స్‌ఫార్మర్లను జులై 28వతేదీనాడు మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి అందజేస్తారు. 1000 కిలోవాట్ శక్తిగల ఈ ట్రాన్స్‌ఫార్మర్లలో ఒక్కొక్కదాని ఖరీదు రు. 28,000.

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయసంఘం

హైదరాబాద్, జులై 16

ఆంధ్రప్రదేశ గ్రంథాలయము యొక్క కార్యనిర్వాహణ సమితి సమావేశము ఇటీవల హైదరాబాదులో సంఘ కేంద్ర కార్యాలయ భవనంలో జరిగినది. శ్రీ కోదాటి నారాయణరావు, బి. ఏ., యల్ యల్. బి. అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణం జూన్51 0 వ వెడమటిలం కలోజరిగిన కార్యనిర్వాహణసమితి సమావేశ తీర్మానాలు, తదుపరిసంఘ పక్షాన నడపిన కార్యక్రమవివరాలు నివేదించిన పిమ్మట కీ. శే. భాసా సుబ్బారావు మరణమునకు విచారమును వెలిబుచ్చారు.

జులై వెలాఖరులోపల జిలాలలోను, హైదరాబాదు నగరంలోను శాఖాసంఘముల ఎన్నికలు జరిపించుటకు, ఆయా శాఖల కార్యనిర్వాహక సమితులను పిలిచి, వారి అభిప్రాయప్రకారం అధ్యక్షులు తమతమ లోకల్ లైబ్రరీ అధారితలను సంఘప్రతినిధులను నామినేటు చేసి సంఘమునకు తెలిపిన తర్వాత లోకల్ లైబ్రరీ అధారిత కార్యదర్శులకందజేయునట్లు కోరుచూ తీర్మానించారు.

హైదరాబాదు నగరంలో సంఘ కార్యాలయమున కనువైన స్థలమును సంపాదించుటకై దిగువ సభ్యులతో ఉపసంఘమును నియమించారు.

శ్రీ కోదాటి నారాయణరావు శ్రీ యం. పి. అనంతబుచ్చన్న శ్రీ కె ప్రసన్న గోపాల్ (-కన్వీనరు)

ఢిల్లీలో నెలాఖరులో జరుగనున్న అంతర్జాతీయ వయోజన విద్యామహాసభకు శ్రీహరి అదిశేషుడు, మ 1961 సెప్టెంబరు నెలలో కోయంబత్తూరులో జరుగనున్న జాతీయ వయోజన విద్యాగోష్ఠికి సంఘ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణంను సంఘ ప్రతినిధులుగ, నియమిస్తూ, గ్రంథాలయ శిక్షణపొందిన ఉద్యోగిని కార్యాలయములో నియమించుటకు నిర్ణయిస్తూను, డాకరు యస్. ఆర్. రంగనాథన్71వజన్మదినోత్సవమును 17 జూను హైదరాబాదు విజయవాడ విశాఖపట్నం, తిరుపతులలో ఉచిత రీతిని జరుపుటకు, ఈ ఉత్సవముల నిమిత్తమేర్పడిన అంతర్జాతీయ కమిటికి విరాళము పంపుటకు విరాయిస్తూ మరికొన్ని తీర్మానాలు చేయబడినవి.

బార్సిలోనా, జులై 17

ఇక్కడి ఫొటోగ్రాఫిక్ ఫిలిం ఫ్యాక్టరీలో సంభవించిన అగ్నిప్రమాదంలో 11 మంది మృతినొందారు.

కాంగ్రెస్ ఓడిపోయిన నియోజక వర్గాలకు అభ్యర్థుల నిర్ణయం

—:(o):—

ఆగస్టు 2వ తేదీన పార్టీ కేంద్ర ఎన్నికల సంఘ సమావేశం

న్యూఢిల్లీ, జులై 17

గత సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోయిన నియోజక వర్గాలనుంచి రానున్న ఎన్నికలలో పోటీ చేయటానికి కాంగ్రెస్ అభ్యర్థులకు నిర్ణయించటానికిగాను కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘం ఆగస్టు 2వ తేదీనాడు ఇక్కడ సమావేశం జరుపుతున్నది.

మధ్యాంతర ఎన్నికలు జరిగిన కేరళ, ఒరిస్సా రాష్ట్రాలలో కాక ఇతర రాష్ట్రాలలో, సుమారు 3 వేల నియోజక వర్గాలలో సుంచి 900 చోట్ల గత ఎన్నికలలో కాంగ్రెస్ ఓడిపోయినది. పార్లమెంటులో కాంగ్రెస్ వంద నియోజక వర్గాలలో ఓడిపోయినది.

కేంద్ర ఎన్నికలసంఘం వచేళ్ళ సూచ్యాన్నికూడా పరిశీలించవచ్చు.

శ్రీ రంగా విచారం వెలిబుచ్చారు.

విద్యార్థుల సమ్మె

(1వ పేజీ తరువాయి)

భారంగా అదాయాన్ని అభివృద్ధి చేసుకోటానికి ఫీజులను హెచ్చించక తప్పటం లేదంటున్నారు. అంతేకాక ఈ హెచ్చింపు తర్వాత కూడా రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాలలో కన్న ఇక్కడ ఫీజులు చాలా తక్కువగా ఉన్నాయనే విషయాన్ని వారు వదే వదే పేర్కొంటున్నారు.

మూడు విశ్వవిద్యాలయాలలో ఫీజుల వివరాలు

ఉస్మానియాలో శ్రీ యూనివర్సిటీ కోర్సుకు కొత్త ఫీజు 35మాత్రమేకాగా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో రు. 46 నుంచి 52 వరకు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో రు. 48 నుంచి 62 వరకు ఉన్నది అలాగే ప్రీప్రొఫెషనల్ కోర్సుకు ఉస్మానియాలో ఫీజు రు. 40 కాగా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో రు 50ఉన్నది. బి. ఎ బి. ఎస్ బి కాంకోర్సులకుఉస్మానియాలో ఫీజు రు 40. ఆంధ్ర విశ్వ విద్యాలయంలో రు 58 నుంచి 61 వరకు, శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలో రు 62 ఉన్నది. ఈ మూడు విశ్వవిద్యాలయాలలో ఇతర కోర్సుల ఫీజులవివరాలుఈవిధంగాఉన్నాయి ఎం. ఎ., ఎ. ఎస్. సి., ఎం కాం ఉస్మానియాలో రు. 50, ఆంధ్రలో రు 60, శ్రీ వెంకటేశ్వరలో రు. 80 బి. ఇ ఉస్మానియాలో రు. 90 (రెండు టరములకు) ఆంధ్రలో రు 72, శ్రీ వెంకటేశ్వరలో రు. 100, ఎల్. ఎల్. బి. ఉస్మానియాలో రు. 60, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో రు 70.

ఈ కోర్సులకు ఉస్మానియాలో ఇప్పటివరకు ఉన్న ఫీజులవివరాలు ఈ విధంగా ఉన్నాయి ప్రీ యూనివర్సిటీ రు 28, ప్రీ ప్రొఫెషనల్: రు 35, బి.ఎ, బి ఎస్ సి, బి.కాం.. రు 35, ఎం ఎ, ఎం.ఎస్‌సి. ఎం, కాం. రు 45. బి.ఇ. రు 70, ఎల్. ఎల్ బి రు 45.

విద్యార్థుల దృక్పథం

అయితే విద్యార్థులేమో 1958 లోనే ఫీజులు హెచ్చించటం జరిగినదని, ఇప్పుడు మళ్ళీ హెచ్చిస్తున్నారని అంటున్నారు.

నల్లగొండలో సమ్మెవిరమణ

నల్లగొండలోని నాగార్జునసాగర్ కళాశాల విద్యార్థులు ఫీజుల హెచ్చింపుపట్ల నిరసనగా జులై 18 నాడు ప్రారంభించిన సమ్మెను నేడు విరమించారు.

వర్షాలులేక నాట్లు ఆగిపోయిన స్థితి

వరంగల్ రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు

(ఆంధ్రభూమి విలేకరి)

వరంగలు, జులై 16

ఈ వర్షాకాలంలో ఇంతవరకు ఇక్కడ పెద్

కృష్ణ వరద కట్టకు ప్రమాదసూచన

దివి తాలూకాలో 16 గ్రామాల ఖాళీ

10 వేల ఎకరాలలో పోగాకు, మరో 10 వేల ఎకరాలలో నువ్వు-గోధుమ ధ్వంసం

విజయవాడ, జులై 17

ఈ ఉదయం 9 గంటలకు కృష్ణానది వరవళ్ళతో 18.4 అడుగులు దాటింది. ఏటి గట్లమీద నిలవనీడ చూచుకున్న ప్రజలను రాత్రి కుంభ వృష్టి విపరీతంగా బాధించింది.

కృష్ణ లంకలోని 250 వంపారాలూ నగరంలోని వీధులలో, పాఠశాలలో తల దాచుకున్నారు. నది ఒడ్డున ఉన్న గ్రామాలలోని వందలాది ప్రజానీకానికి సమాజ విశాఖ శాఖ్యాలయాల వారూ, ఉదారులూ ఆహార పదార్థాలు అందజేస్తున్నారు.

కృష్ణ లంకలో వరదల మీద సర్వే కార్యాలు నడుపుతున్నారు. పురపాలక సంఘం వారితో పాటు, రెవిన్యూ-పబ్లిక్ వర్క్సు శాఖలవారు వరదలనూ, ట్రాక్టర్లనూ ప్రజలను రక్షించడానికి వినియోగిస్తున్నారు.

కొత్తగా కట్టబడిన కృష్ణ అవ్వలి గట్టుకు గండ్లు పడ్డట్టు తెలుస్తున్నది. విజయవాడ హైదరాబాద్ ట్రంకు రోడ్డుమీద ఇబ్రహీం పట్నం వద్ద నుండి అయిదు మైళ్ళ దూరలో వదిగ్రామాలు నీట మునిగి ఉన్నాయి.

అత్తటువ నిలబడి మాడడమే శరణంగా ఉన్నది.

పులిగడ్డ అగ్రహారపై కృష్ణ పొంగి ప్రవహించడం వల్ల ఈ పరివరాల దివి వది గ్రామాల మధ్య సంబంధాలు వరదలి పోయాయి.

కృష్ణ లంకలోని వేలాది ఎకరాలలో పొగాకు సర్వనాశనమైంది.

దివి తాలూకాలోని 16 గ్రామాల్లో ప్రజలు ఆందోళనతో బెట్టకట్టారు వదివేల యెకరాలలోని తోటకూర నువ్వు వంటలు ధ్వంసమయాయి

వరదబాధితులకు ఆహార వసతులు కల్పించడానికి నగరంలో శిబిరం ఏర్పడింది.

పూనా పరిస్థితి

గవర్నరుతో మహారాష్ట్ర ముఖ్యమంత్రి సంప్రతింపులు

నాగపూర్, జులై 17

మహారాష్ట్ర ముఖ్యమంత్రి [illegible] మద్రాసు నుంచి ఈ ఉదయం విమానంలో [illegible]కి చేరారు.

ముఖ్యమంత్రి గవర్నరు శ్రీ శ్రీప్రకాశను కలుసుకుని పూనా పరిస్థితిని వివరించారు. గవర్నరు ఒక వారం రోజులనుంచీ ఇక్కడే మకాం వేసి ఉన్నారు.

ఇవాళ మధ్యాహ్నం శాసన సభలో శ్రీ చవాన్ వివరాలు ప్రకటిస్తారు

187 మంది గెరిల్లాల వధ

వియత్నాం సైనికులచే

సైగాన్, జులై 17

దక్షిణ వియత్నాం సైనికులు విట్టడవిలో దాగి 500 మంది కమ్యూనిస్టు గెరిల్లాలలోనూ, 187 మందిని వధించారని తెలుస్తున్నది

కావలెను

మల్లాస్ బజార్ లేక ఆబిడ్ రోడ్ వరివర ప్రాంతాలలో 200 లేక 300 చ॥ గజ॥ ఖాళీ నలంగాని, పడగొట్టివేయదగిన పాత బంగళాగాని కావలెను. వెంటనే స్వాధీనం చేసి వేయాలి. వివరాలకు అయ్యంగార్, కిరాస్ ఎస్. వెంకటరెడ్డి, అడ్వొకేట్, హిమాయత్‌నగర్, హైదరాబాద్ చిరునామాతో గాని లేక టెలిఫోన్ 34540తో వగలు 10-0 గంటలలోగాని సంప్రదించండి

అమ్మకానికి ఇల్లు

సుల్తాన్ బజారులో, కరెంటు, నీటి వసతి, బావినీరు, ఫ్లష్ మొదలైన ఆధునిక సదుపాయాలు ఏర్పాటయి ఉన్న ఆర్. సి. పి. కొత్త బంగాళా రు 27,000కు అమ్మకానికి గలదు బడీవాడికి చాలా దగ్గర.

కైలాస్ సర్వీసెస్

గవర్నమెంట్ అకౌంట్స్, రియల్ ప్రాపర్టీఏజంట్ 5-5-280 దారుసలాం రోడ్, పీక్‌మీనార్ మసీదు వద్ద, నాంపల్లి, హైదరాబాద్

Printed by K. R. Pattabhiram B.A. at the "Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad and published by K. R. Nandagopal L.M.E.E. for the Proprietors "Andhra Bhoomi" Editor: P. Nageshwara Rao.

గంగా, తీస్త నదీజలాల వినియోగంపై చర్చలు

పాకిస్తాన్‌కు భారత్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ జులై 17

ఇరుదేశాల నీటి వనరుల ప్రవీణులు సాంకేతిక వివరాలను పరస్పరం అందజేసుకున్న అనంతరమే గంగ, తీస్త తదితర నదుల జలాల వినియోగంపై మంత్రుల స్థాయిలో జరిగే చర్చలు ఫలవంతమౌతాయని పాకిస్తాన్‌కు, భారతదేశం స్పష్టీకరించింది.

ఆంధ్రనాటక కళాపరిషత్తు:

మైసూరు గవర్నరుకు ఆహ్వానం

గుడివాడ, జులై 17

గుంటూరులో జరగబోయే ఆంధ్ర నాటక కళాపరిషత్తు వార్షికోత్సవాలకు మైసూరు మహారాజా జయచామ రాజవడయార్‌ను భారత ఉపరాష్ట్రపతినీ, ప్రముఖనిర్దేశకుడు సొరాబ్ మోడీని కార్యవర్గం ఆహ్వానించినట్లు తెలుస్తున్నది

ఈ ఉత్సవాలలో పోటీ వేయదలచిన సమాజాలవారు పరిషత్తు కార్యదర్శి పేర గుడివాడకు వివరాల కోసం వ్రాయవచ్చును.

పూనా వరద బాధితులకు విరాళాలు

పోలాచూర్ జులై 17

పూనా పురపాలక సంఘాధ్యక్షుని నాయకత్వాన వాణిజ్యమండలి వారు పూనా వరద బాధితులకు రు 50 వేలను నిత్యావసరవస్తువులనూ సేకరించారు. ఇప్పటికి 10 వేగన్ ఆహార దాన్యాలను పూనాకు ఎగుమతి చేశారు.

బెలాం వర్తకసంఘం రు 4 వేలూ పురపాలక సంఘం రు 500 లూ వసూలు చేశారు.

స్థానికంగా విరాళాల సేకరణకు సంఘాలు పలు బోట్ ఏర్పాటయ్యాయి.

గ్వాలియర్ మహారాజా అస్తమయం

బొంబాయి, జులై 17

గ్వాలియర్ మహారాజా జీవాజీరావు సిందియా నిన్న రాత్రి గం॥ 11.40 లకు మరణించారు.

ఆయన వయస్సు 45 ఏండ్లు నేడు ఆయన శవాన్ని గ్వాలియర్‌కు విమానంలో తీసుకొని వెళ్తారు.

కేరళలో కాంగ్రెస్ ముస్లింలీగ్ పొత్తు

కమ్యూనిస్టు పార్టీ విమర్శ

ట్రివాండ్రం, జులై 17

రాబోయే పురపాలక సంఘ ఎన్నికలకు కాంగ్రెస్-ముస్లింలీగ్-వ్యవసాయదారుల పార్టీల మధ్య కుదిరిన ఒప్పందం దుర్గాపూరు కాంగ్రెస్‌లో కులమత తత్వాన్ని నిర్మూలించేందుకు చేసిన తీర్మానానికి పూర్తిగా వ్యతిరేకంగా ఉందని కేరళ శాసన సభలోని కమ్యూనిస్టు ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ సి. అచ్యుతమీనన్ ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ అన్నారు.

ఎర్నాకులంలోని నిన్న వివిధ వర్గాలమధ్య కుదిరిన ఒప్పందంవల్ల ముస్లింలీగ్ బలం ఏ విధంగానూ తరగదనీ, పైగా ఇతరరాష్ట్రాలలో కాంగ్రెస్‌తో బేరమాడేందుకు ఉపయోగిస్తుందని అన్నారు.

పురపాలక ఎన్నికలలోను, పంచాయతీ ఎన్నికలలోనూ, ముస్లింలీగ్‌కు కాంగ్రెస్ చేస్తున్న పరోక్ష సహాయంవల్ల కేరళ ప్రజలకే ద్రోహం చేస్తున్నదన్నారు.

తాగుబోతులకు శిక్షలు

మచిలీపట్నం, జులై 17

మద్యనిషేధ చట్టాన్ని ఉల్లంఘించినందుకు పెరసా నాగరత్నం, పట్టపట్ట వెంకటసుబ్బయ్య, రాజుల పాటి సుబ్బారావులకు రెండు మాసాల ఖైదూ, కొండేటి ఈశ్వరమ్మ పట్టపు గంగాచలాలకు చెరి నూరు రూపాయలు జరిమానా పట్టణ మేజిస్ట్రేటు విధించారు. వీరు కాకుండా 15 మందికి జరిమానాలు విధించారు.

త్వరలోనే మొజాంబిక్‌లో స్వాతంత్ర్యోద్యమ వెల్లువలు

డెమోక్రాటిక్‌యూనియన్ అధ్యక్షుని ప్రకటన

అమినియా, జులై 17

మొజాంబిక్ స్వాతంత్ర్య సమర వీరులు అదేశాన్ని "మరో అంగోలా"గా చేయడానికి బద్ధ కంకణులై వున్నారనీ ఈ రోజు నుంచీ వారి విధానం హింస, విప్లవం కాగలదనీ మొజాంబిక్ డెమోక్రాటిక్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ అడెలిన్ గ్వాంబే ప్రకటించారు.

"శాంతియుత పద్ధతులలో స్వాతంత్ర్యాన్ని సముపార్జించుకోలేమని మాకు అర్థమయింది. ఇంక హింసాత్మక, విప్లవాత్మక చర్యలకు దిగుతాము. మన పార్టీలో 2 33 000 మంది సభ్యులున్నారు. భయపడకండి" అని ఇక్కడి మొజాంబిక్ శరణార్థుల నుద్దేశించి శ్రీ గ్వాంబే అన్నారు.

అంగోలాలో 30 మంది జాతీయ వాదుల వధ

కొండజాతులతో ఘర్షణలో

లిస్బన్, జులై 17

పోర్చుగీసు వారికి నమ్మిన బంటులుగా ఉన్న కొండ జాతివారికి అంగోలా జాతీయవాదులకూ జరిగిన బాహా బాహీ పోరాటంలో 30 మంది జాతీయ వాదులు మరణించారు. పోర్చుగీసు వారు 8 మంది మరణించారు. 24 మంది తీవ్రంగా గాయపడ్డారు.

రాష్ట్రంలో రెండు కొత్త కంపెనీల అవతరణ

హైదరాబాదు, జులై 17

1661 జూన్ మాసంలో మొత్తం రూ. 4 50,000/-ల అనుమతించిన పెటుబడితో రెండు ప్రైవేటు కంపెనీలు, సికిందరాబాద్ ధాన్యం లోకు వ్యాపారుల సంఘం (లాభం ఆశించనటువంటి అసోసియేషను) అనే ఒక పబ్లిక్ కంపెనీ రిజిస్టరు చేయబడినాయి. పనిచెయ్యడం మానివేసిన కారణంగా ఒక ప్రయివేటు కంపెనీ పేరు రిజిస్టరులో కొట్టివేశారు.

భాషా సమైక్యతకు అఖిలపక్ష సదస్సు

ఆగస్టులో జరుగ గలదట

న్యూఢిల్లీ, జులై 17

భాషాసమైక్యతా వ్యాప్తికి అఖిలపక్ష సదస్సు ఏర్పాటు చేయడం అవసరమని కేంద్ర మంత్రి శ్రీ లాల్ బహదూర్ చేసిన సూచనను భారత ప్రధాని అమోదం తెలిపినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఈ సదస్సు ఆగస్టులో జరుగవచ్చునని, అస్సాం, జబల్‌పూర్ సంఘటనల దృష్ట్యా భాషాసమత సమస్యలపై ప్రజలకు సముచిత వర్తనా సూత్రాలను బోధించడానికి నిశితంగా చర్చలు జరుపుతారట. ప్రాంతీయ తత్వాన్ని నిర్మూలించడానికి చేసే ప్రయత్నాలలో వెనుకబడిన ప్రాంతాల వారిపై అగ్రవర్ణుల దురాక్రమణలను నిరోధించడానికి మార్గాలు సూచిస్తారట.

బ్రెజిల్‌కు ఒంగోలు ఆవులు

రు. 30 వేలకు కొన్న వివరం

ఒంగోలు, జులై 17

ఒంగోలుతాలూకాకు బ్రెజిల్ నుండి వచ్చిన వ్యాపారులు ఈ ప్రాంతంలోని 17 ఆవులనూ, తొమ్మిది ఎద్దులనూ మొత్తం రు 30 వేలకు కొన్నారు.

బుడత కీచులతో విప్లవ కారుల సంకుల సమరం

లిస్బన్, జులై 17

ఉత్తర అంగోలాలో భారీ ఎత్తున సైనిక చర్యలను పోర్చుగల్ ప్రారంభించింది. గత 48 గంటలలోనూ పోర్చుగీసు సైనికులమధ్య, విప్లవ కారులమధ్య సంకుల సమరం జరిగింది. వేలాది విప్లవకారులు ఒక్కుమ్మడిగా పోర్చుగల్ సైనికపటాలంపై విరుచుకుపడి హోరాహోరీ పోరు సాగించారు. పోర్చుగల్ సైనికులు తీవ్రంగా ప్రతిఘటించారు. కొంతకాలం సంగ్రామం జరిగిన అనంతరం విప్లవకారులు వెనక్కి తగ్గవలసి వచ్చింది

బేగంపేటనుంచి విమానాల రవాణా

కేరళ, మద్రాసు వరద బాధితుల సహాయార్థం

హైదరాబాదు, జులై 17

కేరళ, మద్రాసులలో ఇటీవల సంభవించిన వరదలవల్ల దెబ్బతిన్న వారికి సహాయం చేసేందుకుగాను బేగంపేటనుంచి మూడు డకోటా విమానాలు వెళ్ళాయి.

ఈ విమానాలు వరద పరిస్థితులను పరిశీలించేందుకుగాను అనేక సార్లు వరద ప్రాంతాలలో ఎగిరి జరిగిన నష్టాన్ని పర్యవేక్షించాయి.

సికిందరాబాద్ శ్రీ ఇ. యం ఇ కేంద్రం అధికారులు, తదితర సిబ్బంది వరద బాధితుల సహాయార్థం రు 1200 లు వసూలు చేసి పంపించారు.

అస్సాం, మహారాష్ట్ర, కేరళ, మైసూరు, మద్రాసు, ఒరిస్సాలముఖ్య మంత్రులకు తలా ఒక రు 200లకు చెక్కులను పంపించారు.

యథార్థ కాలజ్ఞాన చరిత్ర

జులై 23 న గ్రంథావిష్కరణ

హైదరాబాద్, జులై 17

శ్రీ స్వామి లింగస్వాముల వారు రచించిన "శ్రీయథార్థ కాలజ్ఞాన చరిత్ర" అను ఆధ్యాత్మిక గ్రంథాన్ని యీ నెల 23 న ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఆవిష్కరిస్తారు.

ఉపముఖ్య మంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి సభ కధ్యక్షత వహిస్తారు.

గ్రంథ ప్రచురణ కర్తలగు శ్రీ బి శంకరయ్య ఆనాటి ఉదయం గ్రంథపూజ, మధ్యాహ్నం అన్నదానం చేస్తారు.

సికింద్రాబాద్‌లోని గ్రైన్ మర్చంట్సు ధర్మశాలలో యీ కార్యక్రమం జరుగుతుంది.

ఆంధ్ర బ్యాంకు డైరక్టర్ల ఎన్నిక

బందరు సబ్ జడ్జిచే తాత్కాలిక ఇంజన్‌క్షన్

మచిలీపట్నం, జులై 17

బందరు ఆంధ్రబ్యాంకు డైరక్టర్లకు మే 12 న జరిగిన ఎన్నిక చెల్లదంటూ శ్రీయుతులు ఇలు రామారావు మానుమూరి జగన్నాదరావు దాఖలు చేసిన దరఖాస్తుపై బందరు సబ్‌జడ్జి యీ నెల 14 న తాత్కాలిక ఇంజన్‌క్షన్ ఇస్తూ ఉత్తరువులు చేశారు. రామారావు, జగన్నాదరావులు ఎన్నికలో పోటీ చేసి ఓడి పోయినారు.

మొత్తం ఎన్నిక అక్రమం అనీ అది చెల్లనేరదనీ ఉత్తరువు లిచ్చి కొత్త ఎన్నిక జరపడమో లేక తిరిగి పోటీని లెక్కించడమో చేయాలని వీరు దరఖాస్తు పెట్టారు.

మంగళూరు, జులై 17

ఇక్కడికి 15 మైళ్ళ దూరంలోని ఎడపడవ వద్ద బస్సు ప్రమాదంలో 11 మందికి గాయాలు తగిలాయి వీరిలో నలుగురు ప్రమాదస్థితిలో ఉన్నారని తెలుస్తున్నది.

ఉమ్మడిమార్కెట్‌లో బ్రిటన్ చేరిక

ఇండియా, పాకిస్తాన్, సింహళం దేశాలు అభ్యంతరాలు తెలుపుతాయి ఛార్లీక్రాఫ్ట్ ప్రకటన

లండన్, జులై 17

ఐరోపా ఉమ్మడిమార్కెట్‌లో బ్రిటన్ చేరడం చేరకపోవడం అంశంపై నిర్ణయం తీసుకోవలసినది ఈ రోజేనని ఇండియా, పాకిస్తాన్, సింహళం దేశాలు భావిస్తున్నట్టు నేను కనుగొన్నాను. ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ చేరదల్చుకుంటే ఆ దేశాలు ఎట్టి అభ్యంతరాలూ తెలుపవు అని బ్రిటన్ విదేశీ వ్యవహారాల శాఖామంత్రి శ్రీ పేటర్ ఛార్లీక్రాఫ్ట్ నేడిక్కడకు రాగానే అన్నారు

కువైట్ వరకు రైలు మార్గం పొడిగింపు

ఇరాక్ ప్రధాని ప్రకటన: అవసరమైతే బలప్రయోగం చేస్తామని హెచ్చరిక

బాగ్దాద్, జులై 17

నిర్మాణంలోఉన్న బాగ్దాద్-బస్రా రైలుమార్గాన్ని కువైట్‌లో వున్న "మా ఒడకేవు" వరకూ పొడిగిస్తామని ఇరాక్ ప్రధాని మేజర్ జనరల్ అబ్దుల్ కరీంకాశిం ప్రకటించారు.

యూఫ్రటిస్ నదీజలాలను కువైట్‌కు తరలించే ఉద్దేశ్యంతో ఖురియా (స్వేచ్ఛ) కాల్వపోకడానికి తప్పుతామని, 100 మైళ్ళ పొడవున్న బాగ్దాద్-ఇక్కోర్టుకు పొరంభోత్సవం చేస్తూ శ్రీ కాశిం వెల్లడించారు.

"ఇరాక్ లోపలపశత్యంతమైన అంతిమ నిర్ణయాన్ని పదులుతున్నది శాంతియుతంగా వ్యవహరించాలనే ఇరాక్ అభిలాష తన హక్కుల పరిరక్షణకు గాను దురాక్రమణను నిరోధించడానికి ఇరాక్ బలప్రయోగం చేయటానికి వెనుకాడదు" అని ఇరాక్ ప్రధాని హెచ్చరించారు.

నిరాయుధీకరణ లేని శాంతి ఒప్పందాలు

అర్థరహితం అని అడెనోవర్ విమర్శ

డార్ట్‌మండ్ జులై 17

అణ్వాయుధ తనిఖీలకు లోబడిన నిరాయుధీకరణను సాధించకుండా కుదుర్చుకున్న శాంతి ఒప్పందాలు అర్థరహితమూ, వ్యర్థమైనవీనూ అవగలవని పశ్చిమజర్మనీ అధ్యక్షుడు డాక్టర్ కోన్రాడ్ అడెనోవర్ ఒకవిగ్రహ ప్రసంగ సందర్భంలో వ్యక్తంగిస్తూ అన్నారు.

నిరాయుధీకరణ సాధన యే ఉద్రిక్తతల సమయింపుకు సాధనం అని అయిన అన్నారు.

ధరలు

[కొత్తూరు సీతయ్యగుప్త]

ఫోన్: (4255)

సోమవారం, 17-7-1961

100 కిలో గ్రాముల తూకంలో

పన్నబియ్యం	67.00	78.00
ముతక బి॥	54.00	56.00
అక్కుళ్ళు	57.50	62.00
19 నంబరు బి॥	58.00	60.00
గొట్టి బి.	—	—
24 నెం. బి॥	65.00	67.00
యస్.ఇ.ఇ. బి॥	63.00	65.00
కుమ్మ బి॥	59.00	61.00
డి. బి.	62.00	63.00
ఇ. 12 బి॥	61.00	62.00
తెల్ల జొన్నలు	38.00	41.00
పట్టి జొన్నలు	83.00	86.25
పచ్చ జొ॥	83.00	84.00
పసుపు	115.00	125.00
కందులు	42.00	43.00
ఎర్ర కందులు	85.00	88.00
పెసలు	52.00	59.00
మినుములు	54.00	58.00
పెసగలు	42.15	48.00
ఉలవలు	86.00	87.00
బెల్లం	27.00	40.00
మిర్చి	85.000	12.00
చింతపండు	69.00	98.00
ఉలిగడ్డ	22.00	25.00
గోధుమ	59.00	62.00
మక్క గోధుమ	56.00	57.00
కుమ్మలు	51.00	54.00
నువ్వులు	134.00	155.00
ఇలావిపలుకు	82.00	90.00
,, పెద్ది	120.00	122.00
ఆముదాలు	68.00	70.00
పత్తిగింజలు	83.00	86.00
నూనె 10 కి.గ్రా	22.50	22.50
పెద కందిపప్పు	58.00	60.00
చిన్నకందిపప్పు	52.00	54.00
మినప పప్పు	74.00	76.00
పెసరపప్పు	73.00	75.00
పెసగ పప్పు	52.00	55.00
శిరిశనగపప్పు	52.00	53.00
లంకపప్పు	41.00	42.00
ధనియాలు	84.00	90.00
ఇలావిశాయ	75.00	—

దేబ్బిడ భూమయ్య నారాయణ వెండి బంగారం నగలవర్తకులు

సిద్దంబర్ బజార్

(ఫోన్: 5260)

తేజాపు బంగారం	141.25
కిపాస్ మార్కు బిళ్ళ	141.50
వెండి వంద తులాలకు	233.00
,, తు 1 కి	2.36
నవరసు	93.00

బొంబాయి మార్కెట్టు

బొంబాయి, జులై 17

(వత్తి రేటి (క్వింటల్‌ధర)

బులియన్:		
వెండి రేటి	200.10	
వాయిదా	200.70	
బంగారం రేటి	120.95	
నవరస్	94.25	
బెంగాల్ దేశీ రు.	229.00	263.00
దోలేరా	213.00	219.00
జరిలా	229.00	256.90
విజయాబ్రోచ్	259.00	293.00
విదేశీ		
కార్నాక్	1625.00	1950.00
మాడాస్	1385.00	1800.00
నూనెగింజలు (వాయిదా)		
ఆముదాలు (పె)	175.25	
(మా)	178.87	
ఆవిశె (పె)	8987	
(పత్తి గింజలు (పె)	95.50	
నూనె గింజలు (రేటి)		
పేరుసెనగ పెదవి	53.50	
,, (నిజాం)	55.25	
కోరమాండల్	55.25	
ఆవిశె (పెదవి)	39.50	
(చిన్నవి)	37.50	
ఆముదాలు (మద్రాసు)	35.00	
(పెదవి)	33.7	
వేరుశనగ నూనె.. (రేటి)	22.90	
ఆవిసెనూనె (రేటి)	18.11	
ఆముదం మొదటి పటు	16.31	
రెండవ రకం	15.6	
కొబ్బరి నూనె	24.75	
కర్పూరం (రేటి)	28.25	
లవంగాలు (,,)	890.00	
మిరియాలు (,,)	228.00	
పాదరసం (,,)	1550.00	
రాగి (తుక్కు)	220.00	
సీసం	75.00	
తుత్తునాగం	160.00	
తగరం	165.00	
150 డి ఇటలీ	18.78	
120 డి ,,	18.78	
150 డి జపాను	19.28	
120 డి జపాన్	20.66	

ఇత్తడి రాగి పారిశ్రామికుల సంఘం

తిలుకపల్లి, జులై 17

ఇత్తడి రాగి పారిశ్రామికుల సంఘ సమావేశం యీ నెల 7 న శ్రీ ఎ. విశ్వనాథం అధ్యక్షతన జరిగింది

మరుసటి సంవత్సరానికి శ్రీ ఎ. రజితమూర్తిని యీ సంఘానికి అధ్యక్షుడనూ, శ్రీ ఎ కుమారస్వామిని కార్యదర్శిగనూ, శ్రీ ఎ. శేషగిరిరావుని కోశాధికారిగనూ, ఎన్నుకొన్నారు మరో 5 గురిని కార్యవర్గానికి ఎన్నుకొన్నారు.



లైఫ్‌బాయ్ సబ్బుతో స్నానంచేసి, ఉత్సాహంగా అవ డ దోరకం మానుకోలాదంటే! ఎంతో తల్లాపకరమైన హోలు కొలవెత్తి వ్రతి రోజూ మరికి లంకుకుంటా పీడ తప్పుచుకో లేదు .. లైఫ్‌బాయ్ మొక్కనెమ్మదలిచిన పరగ మరికిరోపన్న క్రిమంత కడిగివేయును. లైఫ్‌బాయ్‌తో స్నానంచేస్తే మీరు ఆరోగ్యంగా వుంటారు!

ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో, అక్కడ ఆరోగ్యము వున్నది

హిందూస్థాన్ లివర్ లిమిటెడ్

సౌత్ ఇండియన్ కల్చరల్ అసోసియేషన్

(రిజిష్టర్డ్)

వారు సమర్పించు

అద్భుతమైన నృత్య ప్రదర్శన

ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమైన,

కూచిపూడి నాట్యంలో పేరొందిన

కుమారియామినీకృష్ణమూర్తి

అనమాన నృత్యకళా ప్రదర్శన

బుధవారం జూలై 19వ తేదీన రాత్రి 7-00 గంటలకు

గాంధీభవన్ థియేటరులో, హైదరాబాద్

టికెట్లకు ప్రవేశము: రు. 5 2 1.00

విజాదవన్, హిమాయత్ నగర్‌లోనున్న కార్యాలయంతో గాని

లేక

శ్రీ వి వి ఎస్ మినియన్ కిరాణా స్టోర్-బాక్స్ ఆఫీస్ కంపెనీ, కింగ్‌కోఠితో గాని సంప్రదించ వచ్చును.